RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 171 పేజీలు - 08 సోమవారం 18 మే 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



## ఆక్వా, పొగాకు రైతులను
# ఆదుకోండి..

ఆక్వా, పొగాకు రైతుల సమస్యలపై కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖలు

రొయ్యల మేత ధరల పెరుగుదలపై జోక్యం చేసుకోవాలని వినతి

సిగరెట్లపై పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని అభ్యర్థన

మేత ధరల నియంత్రణకు నెలవారీ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు

రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**తొలి అక్షరం/అమరావతి, మే 17:** ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి వేర్వేరుగా లేఖలు రాశారు. రొయ్యల మేత ధరల పెరుగుదల, పొగాకుపై అధిక పన్నుల భారం వంటి కీలక అంశాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆక్వా రైతులకు ఊరట కల్పించండి..

రాష్ట్రంలో రొయ్యల మేత ధరలు విపరీతంగా పెరగడంపై ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. 2026 జనవరి నుంచి మే మధ్య కాలంలో సోయా, ఫిష్ మీల్ వంటి ముడిసరుకుల **మిగతా 2లో...**



## శాంతి ఒప్పందం కుదరకపోతే
# గడ్డుకాలం తప్పదు

ఇరాన్‌పై వైమానిక దాడుల పునరుద్ధరణపై అమెరికా సమాలోచనలు

శాంతి ఒప్పందం కుదరకపోతే గడ్డుకాలం తప్పదని ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

చర్చలకు అమెరికా సుముఖంగా ఉన్నా, వారిపై అపనమ్మకం ఉందన్న ఇరాన్

హార్ముజ్ వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తతలు, అమెరికా నౌకాదళం మోహరింపు




**తొలి అక్షరం/అమెరికా, మే 17:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. 'ఇది తుఫాను ముందున్న ప్రశాంతత' అనే వ్యాఖ్యతో కూడిన ఒక ఏఐ-జనరేటెడ్ చిత్రాన్ని ఆయన పంచుకున్నారు. ఇరాన్‌పై మళ్లీ వైమానిక దాడులు ప్రారంభించే అంశంపై ట్రంప్ **మిగతా 2లో...**

## తెలుగు రాష్ట్రాల్లో
# నిప్పుల వర్షమే!


**మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు**

45 డిగ్రీలు దాటి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం

ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన

వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 17:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. **మిగతా 2లో...**




## విజయ్ నాకు సమవుజ్జీ కాదు

రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు

కమల్ సీఎం అయితే అసూయపడతా

స్టాలిన్ నాకు మంచి మిత్రుడు

పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాణ్ని

రాజకీయాలతో సంబంధం లేదు



2లో.

## ఎబోలా వైరస్ కలకలం

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్‌ఓ

కాంగోలో 88 మంది మృతి

మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు



2లో.

## రెండ్రోజుల్లో రెండు సార్లు సీఎన్జీ ధర పెంపు

వాహనదారులపై ఇంధన భారం - ఇటీవల రూ.2 పెంపు..మళ్లీ ఇప్పుడు రూపాయి పెంపు




2లో.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

కేటీఆర్ విమర్శలు

నిందితున్ని 9 రోజులు కేంద్ర మంత్రి దాచారని ఆరోపణ

బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 17:** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. **మిగతా 2లో...**

## నాలుగు కేటగిరీలుగా
# తెలంగాణ ఉద్యమకారులు



తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు నాలుగు కేటగిరీలు

కేశవరావు నేతృత్వంలో సమావేశమైన ఉన్నతస్థాయి కమిటీ

ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యం

రాజకీయాలకు అతీతంగా, పక్షపాతం లేకుండా గుర్తింపు ప్రక్రియ

జిల్లాల పర్యటనలు, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 17:** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు నేతృత్వంలోని ఈ కమిటీ ఆదివారం తొలిసారి **మిగతా 2లో...**



## ఏపీలో జూన్ 12 నుంచి
# కొత్త పింఛన్లు

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు

కీలక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు సర్కారు

వితంతువులకు కొత్తగా పెన్షన్లు

త్వరలోనే ఆన్ లైన్ లో పేర్లు నమోదుకు అవకాశం

**తొలి అక్షరం/అమరావతి, మే 17:** రాష్ట్రంలోని వితంతువులకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12వ తేదీ నుంచి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. **మిగతా 2లో...**

# ఎబోలా వైరస్ కలకలం

**హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ**

**కాంగోలో 88 మంది మృతి**

**మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు**

**తొలి అక్షరం/కాంగో: మే 17:** ప్రాణాంతక ఎబోలా వైరస్ ఆఫ్రికా దేశం కాంగోలో మరోసారి కలకలం రేపుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఆరోగ్య సంక్షోభాన్ని అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా ఆదివారం ప్రకటించింది. ఈ రకం వైరస్‌కు టీకా అందుబాటులో లేదని అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది.కాగా, అత్యంత వేగంగా వ్యాపించే ఎబోలా వైరస్ కారణంగా కాంగోలో 88 మంది మరణించారు. మరో 336 మందికి ఎబోలా వైరస్ సోకిందని ఆఫ్రికాలోనే అతిపెద్ద ప్రజారోగ్య కేంద్రం సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) శనివారం తెలిపింది. ఈ మేరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తమైంది. బండిబుగ్యో ఎబోలా వైరస్ రకం వల్ల సంభవించిన ఈ వ్యాప్తి అంతర్జాతీయంగా ఆందోళన కలిగించే విషయమని డబ్ల్యూహెచ్ఓ అభిప్రాయపడింది. ఎబోలా కేసుల సంఖ్య, వ్యాప్తి వాస్తవ పరిస్థితిపై స్పష్టత లేదని తెలిపింది. ఈ క్రమంలో అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా, ఇది అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనల ప్రకారం రెండో అత్యున్నత హెచ్చరిక స్థాయి.

**కాంగోలో ఆందోళనకరంగా వైరస్ వ్యాప్తి : డబ్ల్యూహెచ్ఓ**

ఎబోలా సంక్రమించిన వ్యక్తుల వాస్తవ సంఖ్య, భౌగోళిక వ్యాప్తికి సంబంధించి క్లారిటీ రావాల్సి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ ఎబోలా వైరస్ వల్ల ప్రపంచ దేశాలకు తక్షణ ముప్పు లేకపోయినా, కాంగో పొరుగు దేశాలకు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇప్పటికే కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది.

**కాంగో హెల్త్ మినిస్టర్ ఏమన్నారంటే?**

తమ దేశంలో ఎబోలా వైరస్ వ్యాప్తిపై కాంగో ఆరోగ్య మంత్రి శామ్యూల్ రోజర్ కంబా స్పందించారు. బుండిబుగ్యో రకం ఎబోలా వైరస్‌కు వ్యాక్సిన్ లేదన్నారు. ఈ వైరస్ వ్యాప్తికి నిర్దిష్ట చికిత్స లేదని చెప్పారు. ఈ వైరస్ సోకిన మొదటి రోగి ఒక నర్సు అని తెలిపారు. ఆమె ఈ ఏడాది ఏప్రిల్ 24న ఇటూరి ప్రావిన్స్ రాజధాని బునియాలోని ఒక ఆరోగ్య కేంద్రానికి ఎబోలా లక్షణాలతో వచ్చారని వెల్లడించారు. ఈ వ్యాధి సోకితే జ్వరం, రక్తస్రావం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని ఖ.

ఈ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందడాన్ని అత్యంత ఆందోళనకరంగా వైద్య సహాయక బృందం డాక్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఎంఎస్ఎఫ్) పేర్కొంది. ఇంత తక్కువ సమయంలో ఇన్ని ఎబోలా కేసులు నమోదవ్వడం, మరణాలు అత్యంత ఆందోళన కలిగించే విషయమని అభిప్రాయపడింది. ఈ సంస్థ ప్రస్తుతం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన ఇటూరి ప్రాంతానికి వైద్య, సహాయక సిబ్బందిని తరలిస్తోంది.

**మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు**

మరోవైపు, వైద్య అధికారులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ రకం ఎబోలా వైరస్ సోకితే మరణాల రేటు చాలా ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. వ్యాధి సోకిన వారిలో మరణాల రేటు 50 శాతం వరకు చేరవచ్చని అంచనా వేశారు. 2007లో తొలిసారిగా ఈ స్ట్రెయిన్‌ను గుర్తించారని చెప్పారు. కాంగోకు పొరుగున ఉన్న ఉగాండాలోని ఓ వ్యక్తిని ఈ వైరస్ తొలిసారి బలిగొందని వెల్లడించారు. 1976లో గుర్తించిన జైర్ రకం ఎబోలా వైరస్‌కు మాత్రమే వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి చాలా ఎక్కువగా ఉందని హెచ్చరించారు.

**50 ఏండ్లల్లో 15వేల మంది మృతి**

ఎబోలా వైరస్ వల్ల ఆఫ్రికాలో గత 50 ఏండ్లల్లో సుమారు 15,000 మంది చనిపోయారు. ఈ వైరస్ సోకి గతేడాది ఆగస్టులో మధ్య ఆఫ్రికాలో 34 మంది మరణించారు. 2018- 2020 మధ్య కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి చెంది దాదాపు 2,300 మంది చనిపోయారు. కాగా, గబ్బిలాల నుంచి మనుషులకు ఈ ఎబోలా వ్యాధి వ్యాపిస్తుంది. తీవ్రమైన రక్తస్రావం, అవయవ వైఫల్యానికి కారణమవుతుంది. ఈ వైరస్ సోకిన వ్యక్తి శారీరక ద్రవాలు, రక్తాన్ని తాకినప్పుడు ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. ఈ ప్రాణాంతకమైన ఎబోలా వైరస్ 21 రోజులపాటు రోగిలో సజీవంగా ఉంటుంది.

# విజయ్ నాకు సమవుజ్జీ కాదు

**రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు**

**తొలి అక్షరం/తమిళనాడు, మే 17:**
తమిళనాడు ప్రజలు మార్పు కోరుకున్నారని.. అందుకే విజయ్ గెలిచారని స్టార్ హీరో రజినీకాంత్ అన్నారు. తనకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. తానే గనక పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాడినన్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ తనకు మంచి స్నేహితుడని తెలిపారు. అందుకే ఆయన్ని కలిసినట్లు వెల్లడించారు. ఎన్నికల ఫలితాల అనంతరం స్టాలిన్‌ను కలిసిన నేపథ్యంలో రజినీపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆదివారం చెన్నైలోని తన నివాసంలో మీడియా



సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. మరోవైపు విజయ్ సీఎంగా గెలవకూడదని తాను ఎలాంటి ప్రయత్నం చేయలేదని రజినీకాంత్ చెప్పారు. విజయ్‌ను తనకు సమవుజ్జీగా భావించడం లేదన్నారు. తమ వయసులో 28 ఏళ్ల వ్యత్యాసం ఉందన్నారు. కమల్ హాసన్ సీఎం అయితే అసూయ పడతాను గానీ, విజయ్ విషయంలో అలాంటిదేమీ లేదన్నారు. రెండు ప్రధాన పార్టీలను ఢీకొని గెలిచిన విజయ్‌కు తాను శుభాకాంక్షలు తెలిపానని గుర్తుచేశారు.
ఇటీవల ఎయిర్‌పోర్టులో ఓ వ్యక్తి విజయ్ గురించి ప్రస్తావించగా రజినీకాంత్ నవ్వుతూ వెళ్లిపోయిన విషయం తెలిసిందే. దీనిపై విమర్శలు రావడాన్నీ రజినీ తాజాగా ప్రస్తావించారు. ఎవరో వ్యక్తి ఫోన్‌లో రికార్డు చేస్తూ అడిగిన ప్రశ్నకు తాను స్పందించలేదన్నారు. తాను అనవసరంగా ఇతర విషయాల గురించి మాట్లాడే వ్యక్తిని కాదన్నారు.

# శాంతి ఒప్పందం కుదరకపోతే గడ్డుకాలం తప్పదు

**మొదటిపేజీ తరువాయి**

తన ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారనే వార్తల నేపథ్యంలో ఈ పోస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది.
ట్రంప్ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన చిత్రంలో ఆయన తన ట్రేడ్‌మార్క్ 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' టోపీతో ఒక అమెరికన్ నేవీ అడ్మిరల్‌తో కలిసి యుద్ధ నౌకపై నిలబడి ఉన్నారు. అల్లకల్లోలంగా ఉన్న సముద్రం, మెరుపులతో కూడిన వాతావరణం, వెనుక వైపున ఇరాన్ యుద్ధ నౌకలు కనిపించడం వంటివి టెహ్రాన్‌కు ప్రత్యక్ష హెచ్చరికలు పంపుతున్నట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పోస్ట్ ద్వారా ట్రంప్ ఇరాన్‌కు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారని అంతర్జాతీయ మీడియా వ్యాఖ్యానిస్తోంది.ఇదే సమయంలో, ఇరాన్ విషయంలో ట్రంప్ యంత్రాంగం ఒక కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతోందని 'న్యూయార్క్ టైమ్స్' కథనం వెల్లడించింది.



దౌత్యపరమైన ప్రయత్నాలు విఫలమైతే, ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్యలు చేపట్టేందుకు అవసరమైన ప్రణాళికలపై ట్రంప్ సహాయకులు చర్చిస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఇటీవలే ఒక ఫ్రెంచ్ బ్రాడ్‌కాస్టర్‌తో ఫోన్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ట్రంప్ "త్వరలో శాంతి ఒప్పందం జరగకపోతే ఇరాన్‌కు చాలా గడ్డుకాలం తప్పదు. ఒప్పందం చేసుకోవడం వారి ప్రయోజనాలకే మంచిది" అని వ్యాఖ్యానించారు.మరోవైపు, కొత్తగా చర్చలు జరపడానికి ట్రంప్ సుముఖంగా ఉన్నట్టు తమకు సంకేతాలు అందాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి తెలిపారు. అయితే, వాషింగ్టన్ ఉద్దేశాలపై తమకు తీవ్ర 'అపనమ్మకం' ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ కూడా తమ 14-సూత్రాల శాంతి ప్రణాళికకు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏవీ ఫలించవని హెచ్చరించారు.గత నెలలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, కీలకమైన హార్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచంలోని దాదాపు 20 శాతం చమురు వాణిజ్యం ఈ మార్గం గుండానే సాగుతుంది. ఈ ప్రాంతంలో అమెరికా తన నౌకాదళాన్ని బలంగా మోహరించింది. ఈ పరిణామాలన్నీ మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయనే ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.

# రెండ్రోజుల్లో రెండు సార్లు సీఎన్జీ ధర పెంపు

**వాహనదారులపై ఇంధన భారం -ఇటీవల రూ.2 పెంపు..మళ్లీ ఇప్పుడు రూపాయి పెంపు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 17:**
వాహనదారులపై ఇంధన భారం మరింత పెరిగింది. దేశవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలతో ఇప్పటికే సతమతమవుతున్న సామాన్యుడికి సీఎన్‌జీ కంపెనీలు మరో గట్టి షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం దేశీయంగా సీఎన్‌జీ ధరలను మరోసారి పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో పెను భారం పడినట్లైంది. తాజాగా కేజీ సీఎన్‌జీపై మరో రూపాయి చొప్పున ధరను పెంచారు. ఈ పెంపుతో అటు సొంత వాహనదారులు, ఇటు ఆటో, క్యాబ్ డ్రైవర్ల బడ్జెట్ తలకిందులైంది. గడిచిన 48 గంటల్లోనే సిఎన్‌జి ధరలు పెరగడం ఇది రెండోసారి. అంతకు ముందు మే 15న చమురు కంపెనీలు సీఎన్‌జీ ధర కిలో రూ.2 మేర పెంచాయి. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే సీఎన్‌జీ వాహనదారులపై మొత్తంగా మూడు రూపాయల అదనపు భారం పడినట్లయింది. తాజా పెంపుతో రాజధాని ఢిల్లీలో సీఎన్‌జీ ధర కేజీ రూ.80.09కి చేరింది. ముంబయిలోని 84.09కి చేరింది. అలాగే, ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా-గజియాబాద్ ప్రాంతంలో ఈ రేటు రూ.88.70గా నమోదు కాగా.. హైదరాబాద్‌లో అత్యధికంగా రూ.100కు చేరింది. పశ్చిమాసియా యుద్ధం, హార్ముజ్ జలసంధిలో




విధించిన ఆంక్షల నేపథ్యంలో గ్యాస్, చమురు ట్యాంకర్ల రవాణా నిలిచిపోయింది. ఈ పరిణామాల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు భారీగా పెరగడంతో, దేశీయంగానూ ఇంధన ధరలను పెంచడం అనివార్యమైంది. నిరంతరం పెరుగుతున్న ఈ ధరలు సామాన్య, మధ్యతరగతి వాహనదారుల జేబుకు చిల్లు పెడుతున్నాయి. ఇప్పటికే పెట్రోల్ ,డీజిల్ లీటర్ పై మూడు రూపాయలు కేంద్రం అదనంగా పెంచేసింది.

## ఆక్వా, పొగాకు రైతులను ఆదుకోండి..

**మొదటిపేజీ తరువాయి**

ధరలు 20 శాతానికి పైగా పెరిగాయని, దీంతో మేత తయారీ ఖర్చు కిలోకు రూ.31కి పైగా పెరిగిందని లేఖలో ప్రస్తావించారు. ముడిసరుకుల ధరలు తగ్గినప్పుడు రైతులకు ప్రయోజనం బదిలీ చేయని కంపెనీలు, ఇప్పుడు భారాన్ని మోపడం సరికాదని రైతులు వాదిస్తున్నారని తెలిపారు.
ఈ నేపథ్యంలో ఫిష్ మీల్ ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, సోయా దిగుమతులపై ఆంక్షలు సడలించాలని కేంద్రాన్ని కోరారు. మరోవైపు, పౌల్ట్రీ తరహాలో ముడిసరుకుల ధరల ఆధారంగా మేత ధరలను ప్రతి నెలా సమీక్షించే విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

**పొగాకు రైతులను ఆదుకోండి..**

ఇదే సమయంలో, ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా సీఎం దృష్టి సారించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు వేర్వేరు లేఖలు రాశారు. సిగరెట్లపై జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీని భారీగా పెంచడం వల్ల కొనుగోళ్లు మందగించాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు.
గతేడాది వేలంలో కిలోకు రూ.280 ఉన్న ప్రారంభ ధర, ఈ ఏడాది రూ.250కి పడిపోయిందని తెలిపారు. ఈ పన్నుల విధానం వల్ల 43 వేల మంది రైతులు, లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.

## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

**మొదటిపేజీ తరువాయి**

ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.
వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, ఈ ఆరు రోజుల్లో వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు.బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా తాగునీటి బాటిల్‌ను వెంట ఉంచుకోవాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఈ కాలంలో ఎండకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉండటం శ్రేయస్కరం.

## ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

**మొదటిపేజీ తరువాయి**

శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులు త్వరలోనే ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అనేక రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు.రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు.దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

## నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

**మొదటిపేజీ తరువాయి**

సమావేశమై, అసలైన ఉద్యమకారులను నాలుగు కేటగిరీల కింద గుర్తించాలని తీర్మానించింది. ఈ ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని కమిటీ స్పష్టం చేసింది.సమావేశం అనంతరం కమిటీ తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. దీని ప్రకారం, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఉద్యమ సమయంలో గాయపడిన వారిని రెండో కేటగిరీలో, అరెస్టులు, జైలు జీవితం, కేసులు ఎదుర్కొన్న వారిని మూడో కేటగిరీలో చేర్చనున్నారు. ఇక క్షేత్రస్థాయిలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిని నాలుగో కేటగిరీ కింద గుర్తించనున్నారు. వీరిని గుర్తించేందుకు అప్పటి వార్తాపత్రికల క్లిప్పింగులను ఆధారంగా తీసుకోనున్నారు.గత ప్రభుత్వం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూర్చిందని, తమ ప్రక్రియ అలా ఉండదని కమిటీ తేల్చిచెప్పింది. ఉద్యమకారుల గుర్తింపునకు కఠినమైన ప్రమాణాలను రూపొందిస్తామని, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ గౌరవం అందించేందుకు సమగ్ర డేటాబేస్ సిద్ధం చేస్తామని పేర్కొంది. 1969, 1972, 1996 నాటి ఉద్యమకారులతో పాటు వివిధ ఉద్యోగ, కుల, న్యాయవాద, కళాకారుల జేఏసీల నుంచి కూడా సూచనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది.అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో కమిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, అలాగే అభిప్రాయ సేకరణ కోసం జిల్లాల పర్యటనలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం...

**యూనిట్-3లో ఎగసిపడిన మంటలు**

**తొలి అక్షరం/నల్గొండ, మే 17:**

నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.యూనిట్-3 పరిధిలోని టర్బైన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

# చెస్ గ్రాండ్ మాస్టర్ అవార్డు గ్రహీత 'అర్జున్ ఎరిగైసి' కి వివేక్ పురస్కారం 2026

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ప్రతి వ్యక్తి ఇష్టంతోనే అనుకున్న లక్ష్యాలు సాధించగలడని, అసాధ్యం అనిపించిన పని పైన దృష్టిని కేంద్రీకరిస్తే,ఆ పని సుసాధ్యం అవుతుందని చెస్ గ్రాండ్ మాస్టర్ అవార్డు గ్రహీత 'అర్జున్ ఎరిగైసి' అన్నారు. హనుమకొండ శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బాల సంస్కార్-2026 వేసవి శిక్షణ శిభిరంలో మూడవ రోజు విశిష్ఠ అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.మన చారిత్రక ఓరుగల్లు గడ్డ యువ కెరటం,పిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో చెస్ గ్రాండ్ మాస్టర్ అవార్డు గ్రహీత 'అర్జున్ ఎరిగైసి' తన సందేశంలో ప్రతి వ్యక్తి ఇష్టంతోనే అనుకున్న లక్ష్యాలు సాధించగలడని అన్నారు.జీవితంలో ఏదైనా సాధించాలి అంటే, ముందుగా చేసే పనిని ఇష్టంతో ప్రారంభించాలని, ఏ పనినైతే ఇష్టపడతామో,ఆ పని కష్టంగా అనిపించదని తెలిపారు.అసాధ్యం అనిపించిన పని పైన దృష్టిని కేంద్రీకరిస్తే, ఆ పని సుసాధ్యం అవుతుందని,జీవితంలో గెలుపు,ఓటములను సమ దృష్టితో స్వీకరించాలని 'అర్జున్ ఎరిగైసీ' అన్నారు.అనంతరం శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ..చాలా చిన్న వయసులో 'అర్జున్ ఎరిగైసీ' మరెందరో విద్యార్థులకు ఆదర్శమని,భవిష్యత్తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ ఏడాది నుండి ఏదైనా రంగంలో విశేష కృషి చేసినందుకు గాను,వివేక్ పురస్కారాన్ని అందచేస్తున్నట్లు' ప్రముఖ యోగా గురువు జిల్లా ప్రభు చైతన్య ప్రకటించారు.ఈ సంవత్సరం నుండి ఏదైనా రంగంలో విశేష కృషి చేసినందుకు గాను,వివేక్ పురస్కారాన్ని అందచేస్తున్నట్లు,సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రభు చైతన్య సంయుక్తంగా ప్రకటించారు.ఇటీవల చదరంగంలో భారత కీర్తి-ప్రతిష్టలను ప్రపంచం నలుమూలల వ్యాప్తి చేసిన,చదరంగం గ్రాండ్ మాస్టర్ 'అర్జున్ ఎరిగైసీ'కు ఈ ఏడాది-2026 "వివేక్ పురస్కార్-2026"మెమెంటోను,మెడల్ ను బహుకరించి,శాలువాతో ఘనంగా సత్కరించారు.చాలా చిన్న వయసులో 'అర్జున్ ఎరిగైసీ' మరెందరో విద్యార్థులకు ఆదర్శమని,భవిష్యత్తరాలకు స్ఫూర్తిదాయకమని అందుకే ఈ శిభిరంలో పాల్గొన్న బాల-బాలికలకు స్ఫూర్తిని కల్గించే లక్ష్యంతో మా ఆహ్వానాన్ని స్వీకరించి,చెస్ గ్రాండ్ మాస్టర్ 'అర్జున్ ఎరిగైసీ' ఈ శిభిరాన్ని సందర్శించడం హనుమకొండ వాసులుగా గర్వ పడుతున్నామని సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి క్రియాశీలక సభ్యులు చిదర అంజనీ దేవి,పడిదల అనిత,లక్ష్మీ రావు,కె.నరోజనమ్మ,లక్ష్మీదేవి,వీణ,చిర్ర నరోజన,కె.నర్య,కె.వి.రావు,పేట శ్రీనివాస్,అనిల్,అరుణ్,రఘు,భాస్కర్,నరేష్,శ్రీకాంత్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.







# గాజుల పెద్ద వెంకటేశ్వర్లు మృతదేహానికి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

- జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ మే 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకనిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పెద్ద వెంకటేశ్వర్లు వడ దెబ్బతో మృతి చెందగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, చల్లా శ్రీపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, ఎస్సీ సెల్ మండల నాయకులు ఇదంపాక ప్రకాశశీ, మండల నాయకులు ఆకుల ఉప్పలయ్య, కోల నరేష్,ఎడ్ల సురేందర్ మాదాసు రామ్మూర్తి,రవి పటేల్ సుమన్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# నెక్కొండ తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్‌ను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్



**తొలి అక్షరం/నెక్కొండ మే 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన బానోత్ శ్రీకాంత్ గత కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో మాక్స్ కేర్ ఏకశిల హాస్పిటల్ లో సర్జరీ చేయించుకున్న నెక్కొండ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భానోత్ శ్రీకాంత్ ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహన్, కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, నెక్కొండ తండా సర్పంచ్ రవికుమార్,పత్తిపాక సర్పంచ్ సామ్య, బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్, పిట్టకాల బోర్డు సర్పంచ్ సూర్య భాయ్, అలంకానిపేట సర్పంచ్ శ్రావణ్, తోపనపల్లి సర్పంచ్ చాగంటి తిరుమల్, వెంకటాపురం సర్పంచ్ అఖిల్, యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రెటరీ బోడా ప్రవీణ్ కుమార్ పత్తిపాక వార్డు మెంబర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని అరికట్టాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ సంవత్సర నినాదం సమాజంలో అందరూ ఐక్యంగా నివారణ చర్యలు చేపట్టడం ద్వారా డెంగ్యూ వ్యాధిని నిర్మూలించడం తో డెంగ్యూ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా మలేరియా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనశాలను తిలకించి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణ కోసం ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,వ్యాధి చికిత్స కంటే వ్యాధి నివారణ ముఖ్యమని తెలిపారు.అదేవిధంగా రానున్న వర్షాకాలము ను దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుండి వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని,వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే నిర్వహించి రక్త పరీక్షలు చేయాలని తెలిపారు.డెంగ్యూ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా త్వరగా కోలుకోవచ్చని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ...జిల్లాలో ప్రస్తుతం డెంగ్యూ వ్యాధి అదుపులోనే ఉందని,ప్రజలు కూడా తమ సామాజిక బాధ్యతలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండాలని కోరారు.తమ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి వైద్య చికిత్స పొందాలని కోరారు.జిల్లా మలేరియా అధికారి కే.రజిని మాట్లాడుతూ ప్రతి మంగళ శుక్రవారాలలో డ్రైడే పాటించాలని,నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వల్ ఆపరేషన్లు చేపట్టాలని వైద్య సిబ్బందిని కోరారు.వరంగల్ మహా నగర పాలక సంస్థ వైద్యాధికారి రాజేష్ మాట్లాడుతూ మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న డెంగ్యూ వ్యాధి నివారణ చర్యల గురించి వివరించారు.ఈకార్యక్రమంలో డిఎం & హెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు,డిప్యూటీ డిఎం & హెచ్ఓ లు డాక్టర్ ప్రకాష్,డాక్టర్ ఇఫ్తికార్ అహమ్మద్,జిల్లా మలేరియా అధికారి కే.రజిని,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అరుణ్,డాక్టర్ విజయకుమార్,స్థానిక వైద్యాధికారి డాక్టర్ బి.దిలీప్,డాక్టర్ వేద కిరణ్,డాక్టర్ శ్రవణ్,డాక్టర్ దిలీప్ డిప్యూటీ డెమో అనిల్ కుమార్,హెచ్ఈఓ లు సదానందం,విజయేంద్ర కుమార్,మనోజ,మున్సిపల్ సూపర్వైజర్ మధుకర్,వైద్య సిబ్బంది కుమారస్వామి,చక్రపాణి, కోర్నేల్ స్థానిక వైద్య సిబ్బంది ఏఎన్ఎం లు,ఆశాలు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ నకిరేకంటి అశోక్



**తొలి అక్షరం/రామన్నపేట మే 18:** మన ప్రజా అక్షరం చీఫ్ ఎడిటర్ భూపతి శ్రీనివాస్ తండ్రి భూపతి రామయ్య యొక్క పదవదినం కార్యక్రమం సందర్భంగా డాక్టర్ నకిరేకంటి .అశోక్ప్రజా అక్షరం చీఫ్ ఎడిటర్ భూపతి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపినారు ఈ కార్యక్రమంలో ప్రజా అక్షరం జనగం రిపోర్టర్ పాండు భూపతి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇంద్రపాలనగరంలో వడ్ల కొనుగోలు తక్షణమే ప్రారంభించాలి

**రైతులపై రాజకీయ కక్షణ!**

**రైతును రైతు లాగానే చూడాలి**

**రైతులకు పార్టీలకు సంబంధం లేదు**

**కునూరు .సాయికుమార్ గౌడ్ సర్పంచ్ బోగారం యువ రైతు**

**తొలి అక్షరం/రామన్నపేట మే 18:** రామన్నపేట మండలం అన్ని గ్రామాల్లో వడ్ల కొనుగోలు వేగంగా ప్రారంభించాలి మండల వ్యాప్తంగా సుమారుగా 13 లక్షలకు పైగా వడ్ల బ్యాగుల ధాన్యాన్ని రైతులు పండిస్తే నేటికీ 20 శాతం కూడా కొనుగోలు జరగకపోవడం చాలా విడ్డూరకరంగా ఉంది అని యువరైతు బోగారం సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ పత్రికా ప్రకటనలో తెలిపినారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నడూ బాగుపడదు అని రైతులు పండించిన ధాన్యాన్ని 50 రోజుల నుండి కొనుగోలు చేయాలని అధికారుల చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతూ ఉన్నారు.అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులపై రాజకీయాలు చేయడం ఎంతవరకు కరెక్ట్. ఒక ఎకరంపంట పొలం సుమారుగా 50 వేల నుంచి 60 వేల ఖర్చు వస్తుంది రైతులు అప్పుల రూపంలో తెచ్చి 150 రోజులు పంట పండించి. ప్రభుత్వం సూచించిన కొనుగోలు కేంద్రంలో వడ్లను పోసి 50 రోజులు అవుతుంది. 50 రోజుల పైన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే ఆ రైతు యొక్క ఆవేదన ఎవరికి చెప్పుకోవాలి. అధికారికి చెప్పుకోవాలనా. ప్రజా ప్రతినిధికి చెప్పుకోవాలనా ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేయడం చాలా విడ్డూరంగా ఉంది అని తెలిపినారు.కొనుగోలు చేసిన ధాన్యంలో క్వింటాల్కు మూడు నుంచి ఐదు కిలోలు కట్టింగ్ చేయడంచాలా విడ్డూరంగా ఉంది అనిపేరుకే మిల్లర్ల పైన పర్యవేక్షణ చేస్తున్నారు కానీ నేటికీ మిల్లుల్లోకి వెళ్లిన లారీలు దిగుమతి కాక అటు లారీ ఓనర్లు ఇటు లారీ డ్రైవర్లు లారీలు ఎగుమతి చేసిన ధాన్యం రైతులు తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారు ప్రభుత్వం నేటికైనా స్పందించి రామన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించి చివరికి గింజ వరకు కొనుగోలు చేయాలి. ఇంద్రపాలనగరంలో 70 మంది రైతులు ప్రభుత్వం సూచించిన స్థలంలో మాత్రమే వడ్లు పోశారు. ప్రభుత్వం సూచించని స్థలము అయితే మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ వివిధ శాఖల అధికారులు ఆ కొనుగోలు కేంద్రానికి వచ్చి కాంటాలను ప్రారంభిస్తామని కొబ్బరికాయ ఏ విధంగా కొట్టారు ప్రభుత్వానికి సంబంధించిన బ్యానర్ ఏ విధంగా పెట్టారు. రైతులపై రాజకీయం చేయడం తగదు ఇంద్రపాలనగరంలో ఉన్న అన్ని కొనుగోలు సెంటర్లలో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని కొనుగోలు సెంటర్లలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి రైతులపై రాజకీయం చేయకుండా రైతులను ప్రజాప్రతినిధులు అధికారులు రైతు లాగానే చూడాలి అని తెలిపినారు. లేదంటే రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన యువరైతులతో చర్చలు జరిపి ముందుకు సాగుతామని తెలిపినారు



# పదవ తరగతి విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట 18:** రామన్నపేట మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతు పదవ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో మొదటి ర్యాంకుపొందిన బోడ.సాత్విక జెడ్ పి హెచ్ ఎస్ రామన్నపేట ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన ఇంద్రపాలనగరం వెల్లంకి గ్రామ విద్యార్థులను టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి యాదాద్రి జిల్లా డీఈవో కే సత్యనారాయణ విద్యా వారోత్సవాల్లో భాగంగా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు రామన్నపేట ఎంఈఓ గవ్వ. జ్యోతి వెల్లంకి హెడ్మాస్టర్ సురేందర్ రెడ్డి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలి

**• మున్సిపల్ చైర్మన్‌కు సిపిఎం పార్టీ వినతి**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 17:** పేద ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా స్వంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిజమైన అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా, రాజకీయ పక్షపాతం లేకుండా వెంటనే కేటాయించాలని ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎన్ రాజు పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడుతూ షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్నారు నిరుపేద ప్రజలకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని వారు విజ్ఞప్తిచేశారు అదేవిధంగా పట్టణంలో అనేకమంది పేద ప్రజల సంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఇబ్బందికర పరిస్తితులు జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిజమైన వారిని గుర్తించి పాదదర్శంగా కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నారని వారు ఉన్నారు. 1. రెండో విడత అర్హుల జాబితాను వెంటనే ప్రకటించాలి 2. ఇండ్ల కేటాయింపులో అవినీతి, ఆలస్యం నివారించాలి 3. నిరాశ్రయ పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి3. ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి"ఇల్లు ప్రతి పేద కుటుంబానికి హక్కు దానిని వెంటనే అమలు చేయాలి!" ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు లక్ష్మి కావాలి రాజు మహమ్మద్ బాబు పారిజాత మీనాజీ బేగం లలిత శ్రీలత అంజమ్మ అంగోత్ లక్ష్మి శ్రీకాంత్ ముఖిత్ సంతోష తదితరులు పాల్గొన్నారు.


# షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యా వారోత్సవాల ముగింపు వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 17:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా మే 11 నుంచి మే 17, 2026 వరకు నిర్వహించిన విద్యా వారోత్సవాల ముగింపు ఉత్సవాలు ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, షాద్నగర్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి, అలాగే వివిధ విశ్వ విద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న ప్రతిభావంతులైన విద్యార్థుల్ని కళాశాల సన్మానించింది. ఉత్తమ ప్రతిభా విద్యార్థులుగా గుర్తించబడినవారి పేర్లో ఎమ్మెసి రసాయనశాస్త్రం అభ్యసిస్తున్న దశరథ్, హరివెన్నెల, మహాలక్ష్మి, శ్రీ వాణి, ఎంబిఏ అభ్యసిస్తున్న గాయత్రి, దశరథ్, ఎండీ . అలీ అన్సారీ, ఎం ఏ తెలుగు చదువుతున్న మురారి ఉన్నారు. అలాగే జాతీయ స్థాయి చెస్ క్రీడాకారుడు పూర్వ విద్యార్థి వానరసి జగన్ ను కూడా కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఇతర అధ్యాపకులు సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల విద్యార్థులకు అభ్యర్థనగా, డిగ్రీ కాలంలోనే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించి దాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయమని సూచించారు. తపనతో కొనసాగితే విద్యార్థులు తమ ఇష్టమైన రంగంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వారు అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పాలాది శ్రీనివాసులు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న యూనివర్సిటీలలోని మంచి గ్రంథాలయ వనరులను వినియోగించి, పోస్ట్ గ్రాడ్యుయేషన్ సమయంలోనే వివిధ పోటీ పరీక్షల కోసం సన్నద్ధమవ్వాలని, అది తదుపరి ఉద్యోగ అవకాశాలను పెంచుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో శాంతి, రవి ప్రసాద్, దేవయ్య, సత్యనారాయణ, జయ కాగడా, అనురాధ, నదిరా తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏప్ సెట్ ఫలితాలు మోషన్ విద్యార్థుల ప్రభంజనం



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఏప్ సెట్ ఫలితాలలో హన్మకొండ లోని రాజస్థాన్ కోటా మోషన్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించి ప్రభంజనం సృష్టించారని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. బిట్ల హాసని 2384 ర్యాంక్ (2626ట01163), ఇమ్మడి శరణ్య 3476 ర్యాంక్ (2621ట05264), పలిక శ్రీవర్ధిత 4792 ర్యాంక్ (2623ఱ10020) అంచ ప్రవళిక 7673 (2621ట01044) ర్యాంక్ లు సాధించినట్లు తెలియజేశారు. ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారికి తోడ్పడిన అధ్యాపకులకు సహకరించిన తల్లి దండ్రులకు మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యా వారోత్సవాలు ముగింపు... రిపోర్టర్లకు సన్మానం



**తొలి అక్షరం/రామన్నపేట మే 18:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు సమాజంలో బాధ్యతాయుత పాత్ర పోషిస్తున్న పాత్రికేయులను కళాశాల యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం మాట్లా డుతూ గత వారం రోజులుగా విద్యా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ రంగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి కళాశాలకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. కళాశాలలో జరిగే కార్యక్రమాలను వార్తల ద్వారా సమాజానికి చేరవేస్తూ కళాశాల అభివృద్ధికి తోడ్పడు తున్న పత్రికా విలేకరుల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికం ఎడిటర్ కొండ మల్లేశం గౌడ్, నవతెలంగాణ రిపోర్టర్ బూరుగు వెంకటేశం, తెలంగాణ గళం రిపోర్టర్ కె.వి. సుధాకర్ రాజు, తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్, మన ప్రగతి రిపోర్టర్ కైరం కొండ సంతోష్ కుమార్‌లను కళాశాల అధ్యాపకులు శాలువాలు కప్పి, షీల్డ్‌లతో ఘనంగా సన్మాని ంచారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, సభ్యులు డాక్టర్ రత్న మంజుల, రాధిక, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వ రరావు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. చిన్నబాబు, పరిపాల నాధికారి జి. కరుణా కర్, అధ్యాపకులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్. వెంకట్ గౌడ్, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ పి. బ్రహ్మం, డాక్టర్ ఎం. రవీందర్ రావు, డాక్టర్ రాచమళ్ల శ్రీను, టి. శ్రీనివాస్, జె. నరేశ్, రవి, కార్యాలయ సిబ్బ ంది శ్రీదేవి, నాగరాజు, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎప్ సెట్ -26 ఫలితాల్లోనూ రెజోనెన్స్ విజయఢంఖా

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఫలితాలలో రెజోనెన్స్ వరంగల్ కళాశాలలు ఎప్పటిలాగానే సత్తా చాటాయి. రెజోనెన్స్ విద్యార్థులు జేఈఈ మెయిన్ అడ్వాన్స్, నీట్ జాతీయస్థాయి ఫలితాల్లోనే కాకుండా ఎప్ సెట్ -26 ఫలితాల్లో కూడా ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈసంవత్సరం తమ విద్యార్థులు డి.స్నితిక (2611ట01229)-753వ ర్యాంకు, సి. హెచ్. భవనేశ్వరి(2611ట01940) 878 వ ర్యాంకు, డి.సంజన (2612ఌ01245) 925 వ ర్యాంకు, ఎ. రితిక (2624ట02134)982 వ ర్యాంకు సాధించి రాష్ట్రంలోని ఉన్నతశ్రేణి కళాశాలల్లో సీట్లు సాధించబోతున్నారని వీరితోపాటు 291 మంది విద్యార్థినీ విద్యార్థులు 10 వేల లోపు ర్యాంకులు సాధించి తెలంగాణ రాష్ట్రంలోని టాప్ 10 కళాశాలల్లో సీట్లు సాధించే అవకాశం ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రెజోనెన్స్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి ఈ ఘన విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తమ శ్రేయోభిలాషులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో రెజోనెన్స్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సి ఎ ఓ లెక్కల రమ్య రాజిరెడ్డి, డీన్ బి.ఎస్. గోపాల్ రావు, ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శరవేగంగా గ్రామీణ ప్రాంతంలో జనగణన



**తొలి అక్షరం/నెక్కొండ మే 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని చిన్నకోల్పోల్ గ్రామంలో జనగణన కార్యక్రమాన్ని చిన్న కొర్పోల్ పాఠశాల హెచ్ ఎం సాంబయ్య ఇంటింటికి తిరుగుతూ జనాభా వివరాలను సేకరిస్తూ కొనసాగించడం జరుగుతుంది . ఈ క్రమంలో ప్రభుత్వం అతి కొద్ది సమయంలోనే జనగణన పూర్తి చేయాలని చెప్పడం కొంచెం కష్టతరమైనప్పటికీ స్కూల్ ఓపెన్ కావడానికి 22 రోజులు సమయం ఉంది ఈలోపే జనగణ మొత్తం పూర్తి చేయాలని చెప్పి ఆదేశించడం కొంచెం కష్టతరమైన పని అంటూ హెచ్‌ఎం సాంబయ్య వాపోయారు. మళ్ళీ పాఠశాల ఓపెన్ అయ్యేసరికి తెలంగాణ రాష్ట్రంలో ఉండే వివిధ గ్రామాలలో మొత్తం జనగణన వివరాలను పూర్తిచేసి రఫ్, ఫెయిర్ కాగితాలను అందించాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని, అతి కొద్ది సమయంలోనే ఈ జనగనగా పూర్తి చేయాల్సిన బాధ్యత ఉందని చెప్పి వేగంగా జన గణన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న చిన్న కొర్పోల్ యుపిఎస్ హెచ్‌ఎం సాంబయ్య తన కర్తవ్యాన్ని పూర్తిగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సర్వేలో భాగంగా తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్, కొయ్యడ సూర్యం, కొయ్యడ అశోక్ కొయ్యడ రాజు, పిట్టల రాజు కరోబార్ ,వివిధ కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తూ నమోదు చేసుకోవడం జరిగింది.

# బోగారం గ్రామంలో యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/రామన్నపేట మే 18:** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పిలుపుమేరకు బోగారం గ్రామంలో యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ గంపల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో చేయడం జరిగింది యూత్ అధ్యక్షునిగా చిరబోయిన .నవీన్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోగు .సురేష్ యాదవ్ ఉపాధ్యక్షులుగా గుంతకండ్ల. నవీన్ రెడ్డి బొడ్డేపల్లి .శివప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా జిల్లా .సుధీర్ కుమార్ కనుకు. మల్లేష్ అంతటి. శివ మేడి. సాయిబాబా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నేరటి.మనీ యాదవ్ కార్యదర్శులుగా కందగట్ల .భాస్కర్ నాయని .మల్లేష్ మేడి .మచ్చ గిరి కోశాధికారిగా రాపోల్. అశోక్ కార్యవర్గ సభ్యులుగా కడారి .గణేష్ చనిపోయిన .సాయి గోగు వంశీ గుంత కండ్ల .గణేష్ రెడ్డి కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బోగారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మధ్యపురి .ఐలయ్య గోగు .సత్తయ్య గోగు. హరిప్రసాద్ యూత్ మండల్ నాయకులుకందగడ్డ .రాహుల్ గుంతకండ్ల గోవర్ధన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంపల.జీవన్ రెడ్డి గంపల.గోపాల్ రెడ్డి జిల్లా. దత్తాద్రి కందగట్ల. ఆదినారాయణ గోగు.కిష్టయ్య వనం.కిష్టయ్య బొడిపల్లి .లింగయ్య ఎన్ ఎస్ యు ఐ గ్రామ శాఖ అధ్యక్షుడు కనుక రాము గుర్రం.లక్ష్మణ్ మేడి. నరసింహ నేరటి. మల్లేష్ ఆమనగంటి .ధనుంజయ బోడ .పరుశురాం బొడ్డుపల్లి .హరి ప్రసాద్ భోగ .బన్నీ మెట్టు .నాని బొడ్డుపల్లి .ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్‌నీ సన్మానించిన ఆచార్య రాహత్ ఖానం



**తొలి అక్షరం/రామన్నపేట మే 18:** విద్యా వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట లో రామన్నపేట మండలానికి చెందిన తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్ నీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం ఘనంగా సన్మానించినారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్యవైస్ ప్రిన్సిపల్ పి. వెంకటేశ్వరరావు అకాడమిక్ కోఆర్డినేటర్ జె. చిన్నబాబు అధ్యాపక బృందం పాల్గొన్నారు

# దొంతి అవియుక్త్ రెడ్డికి యువజన కాంగ్రెస్ తరపున ఘన స్వాగతం

**- స్వదేశీ ఆగమన శుభాకాంక్షలు**



**తొలి అక్షరం/నెక్కొండ మే 17:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రంలో నుండి యంగ్ డైనమిక్ యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన యువజన కాంగ్రెస్ నాయకులునర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి తనయుడు అమెరికాలో ఉన్నత చదువులకై వెళ్లి స్వదేశానికి తిరిగి చేరుకున్న సందర్భంగా రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో రాష్ట్ర యూత్ నాయకులు పడిదల నవీన్ కుమార్, ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికిన నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నెక్కొండ మండల వివిధ గ్రామాల సర్పంచ్ యువ నాయకులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు పరపతి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా మిడివెల్లి పట్టాభి**

**ఉపాధ్యక్షులుగా మిడిదొడ్డి సురేష్ కుమార్**

**ప్రధాన కార్యదర్శిగా బాసాని నరసింహారావు**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** మున్నూరు కాపు పరపతి సంఘం,ప్రశాంత్ నగర్,కాజీపేట మెయిన్ రోడ్డు ఎస్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో సర్వసభ్య సమావేశము నిర్వహించారు. 17-05-2026 రోజున ఉదయం 11-00 గంటలకు నిర్వహించిన సమావేశంనకు సభ్యులందరూ వారి కుటుంబ సభ్యులతో సహా హాజరైనారు. సమావేశమునకు ముందు ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షులుగా బాసాని నర్సింగరావు అధ్యక్షతన 14 వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. కార్యదర్శి మీడివెల్లి పట్టాభి బ్యాలెన్స్ షీట్ పంపిణీచేయడం జరిగింది. ఇట్టి నివేదికను చర్చించి ఆమోదం తెలపనైనది. ఈ యొక్క సమావేశంలో అతిథులను,పాత కార్యవర్గాన్ని సత్కరించారు. మున్నూరు కాపు సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల రవికుమార్ సంఘంలో రిటైర్డ్ అయిన సభ్యులను సన్మానించారు. ఇందులో సుంకరి వేణుగోపాల్,మీడివెల్లి పట్టాభి ఉన్నారు. ఈ సంఘంలో సీనియర్ సిటిజన్ 85 సంవత్సరాలు నారాయణరావును,పాత కార్యవర్గాన్ని సత్కరించారుఈ సమావేశంలో నూతన తీర్మానాలు కొత్త సభ్యులను కాలనీ వాసులనే తీసుకోవాలని నిర్ణయించారు. అనంతరం 2026 నుండి 2028 వరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మిడివెల్లి పట్టాభి,ఉపాధ్యక్షులుగా మిడిదొడ్డి సురేష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా బాసాని నరసింహారావు,సహాయ కార్యదర్శిగా సుంకరి జోగారావు,కోశాధికారిగా సిరిపురి సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారులుగా కొండ్ర నరసింహ రావు,కనుకుంట్ల రవికుమార్ లు వ్యవహరించారు. సమావేశ అనంతరం కుటుంబ సభ్యులతో భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సంఘం గౌరవ అధ్యక్షులు కొండ్ర నర్సింగరావు,సభ్యులు ఆకుల సంతోష్,వాసం శ్రీనివాస్ సుంకరి వేణుగోపాల్,బొల్లం వెంకటేష్,జగదీష్, సుధాకర్ మహిళలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధ పట్ల అవగాహన కార్యక్రమం




**తొలి అక్షరం/రామన్నపేట మే 18:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలను ఆరవ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు విద్యార్థులకు కృత్రిమ మేధపట్ల అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కృత్రిమ మేధ పాత్ర నేటి సమాజంలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదని, భవిష్యత్తులో కృత్రిమ మేధ నైపుణ్యాన్ని కలిగిన వారికే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఐబిఎం. కన్సల్టెన్సీలు సాయి రాఘవేంద్ర, లక్ష్మీ ప్రసన్న, సోమనాథ్ లచే కృత్రిమ మేధ పరిజ్ఞానం పట్ల విద్యార్థులకు చక్కని అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ మరియు ప్రోగ్రాం ఇంఛార్జి డాక్టర్ జె . చిన్నబాబు, సభ్యులు డాక్టర్ ఎం.రవీందర్ రావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, పరిపాలనాధికారి జి. కరుణాకర్,అధ్యాపకులు డాక్టర్ జి. సునీత, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్.వెంకట్ గౌడ్, ఎం. అనిత, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ ఎం. రవీందర్ రావు, డాక్టర్ రాచమళ్ళ శ్రీను, టి. శ్రీనివాస్, జె. నరేశ్,రవి, ఆంజనేయులుతో పాటు కార్యాలయ సిబ్బంది శ్రీదేవి,నాగరాజు, నవీన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోరాట ఫలితమే కే.కే కమిటీ: చీమ శ్రీనివాస్

**ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం తొమ్మిదేళ్లుగా నిరంతర ఉద్యమాలు**

**తొలి అక్షరం/ఉప్పల్ మే 17:** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గత తొమ్మిదేళ్లుగా నిర్వహించిన ఉద్యమాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం కే.కే కమిటీని ఏర్పాటు చేసిందని ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు డా. చీమ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులను రాజకీయ పార్టీలు విస్మరించిన సమయంలో కొద్దిమంది ఉద్యమకారులతో ఫోరంను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను ఐక్యం చేస్తూ చైతన్యం కల్పించామని పేర్కొన్నారు. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఉద్యమకారులకు అందుతున్న సంక్షేమ ఫలాలు తెలంగాణలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సదస్సులు, రౌండ్‌టేబుల్ సమావేశాలు, ధర్నాలు, పాదయాత్రలు, పోస్టుకార్డు ఉద్యమాలు చేపట్టామని చెప్పారు. ఉద్యమకారుల సంక్షేమ అంశాలను రాజకీయ పార్టీల ఎన్నికల ప్రణాళికల్లో చేర్చాలని అన్ని పార్టీలను కోరినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకత్వంతో చర్చించి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ వంటి హామీలు ఎన్నికల ప్రణాళికలో చేర్చేలా కృషి చేశామని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా హామీల అమలుకోసం ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగించామని చెప్పారు. హరిహర కళాభవన్‌లో నిర్వహించిన భారీ సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ కమిటీ ఏర్పాటు విషయమై హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కమిటీ ఏర్పాటులో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. తాజాగా తార్నాకలో నిర్వహించిన సదస్సులో కూడా కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. నిజమైన ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ ఫలాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం, సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణమే ఫోరం లక్ష్యమని డా. చీమ శ్రీనివాస్ తెలిపారు. గత తొమ్మిదేళ్లుగా 33 జిల్లాల్లో మండల కమిటీలతో ఫోరం బలమైన ప్రజాసంఘంగా నిలిచిందన్నారు.




# పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు

**• అందజేసిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీను నాయక్.**





**తొలి అక్షరం/నెక్కొండ మే 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామ పంచాయతీ పరిధిలో సోమ్లా తండకు చెందిన ధరావత్ శాంతి వైఫ్ ఆఫ్ విజేందర్ కు 77,500 గాంగ్య తండకు చెందిన బానోతు సరిత వైఫ్ ఆఫ్ రాజేందర్ కు 37,000 నాజ్య తండకు చెందిన గుగులోతు ఝాన్సీ వైఫ్ ఆఫ్ బద్రుకు 10,000 మొత్తం 1,24,500 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కున అందజేసిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీను ఉప సర్పంచ్ మూడు మంగమ్మ - రాజేందర్ మరియు గుగులోతు శ్రీనివాస్ ,మూడు జాన్య ,మూడు రాంబాబు, బానోతు చందా,సురేష్ ,శంకర్, ధర్మ, కాంతమ్మ,రమేష్ ,ఆంగోతు సామ్య తదితరులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.

# దేశంలోనే అతిపెద్ద పార్టీగా విస్తరించేందుకు కేసీఆర్ కృషి

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**

**ఆన్లైన్ సభ్యత్వం పై దృష్టి సారించండి**



**తొలి అక్షరం/కల్లూరు, మే 17:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ ప్రాంత అభివృద్ధి కొరకు ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద పార్టీగా ఆవిష్కరించేందుకు కెసిఆర్ కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం డిఎన్ని ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఓటర్ల జాబితా సవరణ నమోదు కార్యక్రమం త్వరలో జరుగుతుందని గ్రామస్థాయి నాయకులతో కలిసి ప్రతి గ్రామంలో బి ఎల్ ఓ లు దగ్గర ఉన్నటువంటి ఓటర్ల జాబితా పరిశీలించి ఓటర్లు మార్పులు చేర్పులు విధానంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల సమయంలో హడావుడిగా కాకుండా ఇప్పటినుండి ఓటు అనేది చాలా ప్రాముఖ్యత ఉన్నది ఆ ఓటును పూర్తిస్థాయిలో వినియోగించేందుకు డబల్ ఓట్లు పేరున కొన్ని ఓట్లు తొలగించడం జరుగుతుందని ఎక్కడైనా రాష్ట్రంలో ఒకచోట మాత్రమే ఓటు వినియోగం ఖచ్చితంగా ఉండేలా చూడాలన్నారు. ప్రతి కార్యకర్త ప్రతి గ్రామంలో అందుబాటులో ఉండి ఓటర్ల జాబితా పరిశీలించి మార్పులు చేర్పులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.**సభ్యత్వ నమోదుపై దృష్టి సారించండి సండ్ర** గత మాదిరిగా కాకుండా ఈసారి బిఆర్ఎస్ పార్టీ సభ్యత నమోదు మొత్తం ఆన్లైన్లోనే పొందపరచడం జరుగుతుందని ప్రతి బూతు లో ఇద్దరు స్మార్ట్ ఫోన్ కలిగిన యువకులను ఎంపిక చేసి ప్రతి ఇంటికి తిరుగుతూ ఫోటోతో సహా సభ్యత్వం ఆన్లైన్ చేయాలని ఈ ప్రక్రియపై ప్రతి నాయకుడు దృష్టి సారించాలన్నారు. వెంటనే గ్రామాల్లోకి వెళ్లి గ్రామస్థాయి నాయకులు సహకారంతో ప్రతి బూత్ కు పార్టీకి చెందిన ఇద్దరు యువకులను ఎంపిక చేయాలని సూచించారు.**రైతుల పట్ల వివక్ష చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం**ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునే రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతూ ఇబ్బందులు గురి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో దాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగానే కాటాలు వేసి మిల్లర్లకు పంపించి డబ్బులు వెంటనే రైతు ఖాతాలో జమ చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి భిన్నంగా ఉంది అని లారీలు కొరత, హమాలీలు కొరత, గన్ని సంచులు కొరత, మిల్లర్లు ఇబ్బందులు, క్వింటా వడ్లకు 12 కేజీల కొత అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతు అన్ని విధాల బాధలకు ఇబ్బంది పడుతూ వరి పొలాల్లో ఉండాల్సిన రైతులు రోడ్ల పైకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు, అయినా ఈ ప్రభుత్వానికి రైతుల బాధలు అర్థం కావడం లేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న తను పార్టీ నాయకులతో కలిసి ఇప్పటికే తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండల కేంద్రాల్లో రైతుల తో ధర్నా చేయడం జరిగిందని, పార్టి నాయకులు అధికారులను కలవడం ధర్నాలు చేపట్టడమే కానీ కనీసం ప్రభుత్వంలో ఉన్నవారు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికే 70 శాతం వడ్లు ప్రైవేటు వ్యాపారస్తులకు, అమ్ముకున్నారని కళ్ళల్లో ఉన్న 30% వడ్లు కొనే దిక్కు కూడా లేదని అన్నారు. రైతు పరిస్థితి దయనీయనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క నీట్ పేపర్ లీక్ చేస్తూ 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని విద్యార్థులు, నిరుద్యోగులు పరిస్థితి అగమ్య గోచరముగా మారిందన్నారు. ఇంత జరుగుతున్న కూడా పలు రాజకీయ పార్టీలు నాయకులు కేంద్ర ప్రభుత్వం రైతులు పట్ల స్తబ్దత చూపుతున్నారని, అర్థం కావడం లేదన్నారు. ప్రజా సమస్యలపై స్పందించి మాట్లాడిన వారిపై ఈ రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెట్టడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటిసి లు కట్టా అజయ్ కుమార్ , చెక్కిలాల మోహన్ రావు,
లక్కినేని రఘు, సీనియర్ నాయకులు, కోటగిరి సుధాకర్ బాబు, రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మున్సిపాలిటీ 18 వ వార్డ్ కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, మేకల కృష్ణ, మందడపు అశోక్ కుమార్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ఇస్మాయిల్, నర్వనేని అంజయ్య, షరాబు వెంకటేశ్వర్రావు, లగడపాటి శ్రీనివాసరావు, బెల్లంకొండ చలపతిరావు, గోదా చెన్నారావు, గుగులోత్ శ్రీనివాసరావు, ఉబ్బన వెంకటరత్నం, రాచమల్ల నాగేశ్వరావు, సిహెచ్ కిరణ్, ఇంతియాజ్, మరకల చంటి, ఇర్ఫాన్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కేశవరావు కమిటీ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

**• తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్**





**తొలి అక్షరం/ఆత్మకూరు, 17 మే:** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఎండి బాబుమియా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జీవో నెంబర్ 679 ద్వారా కేశవరావు ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఇందుకు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. అయితే ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు స్పష్టమైన విధివిధానాలు రూపొందించి, వాటికి ఖచ్చితమైన కాలపరిమితిని నిర్ణయించాలని కోరారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తూ ఇప్పుడు కమిటీ ఏర్పాటు చేయడం ఒకవైపు సంతోషమే అయినప్పటికీ, కాలపరిమితి లేకుండా ఉద్యమకారులను మభ్యపెట్టే ప్రయత్నమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. జూన్ 2వ తేదీలోపు కమిటీ తన నివేదిక సమర్పించేలా గడువు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరగాలని, కేసులు లేని వారు కూడా ఎంతోమంది ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అలాంటి వారి ఫోటోలు, పత్రికలలో వచ్చిన వార్తా కటింగ్‌లు, ప్రకటనలను కూడా ఆధారాలుగా పరిగణలోకి తీసుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డొంక దువ్వ రాజయ్య, గ్రామ అధ్యక్షులు బలబద్ర కిషోర్, మంద రవి, భాష బోయిన సదానందం, సుధాకర్, వంగరి సమ్మయ్య, టేంకురాల రామారావు, నత్తి దేవేందర్, పెరుమళ్ళ స్వామి, కుక్కల జంపయ్య, కరివేద సాంబారెడ్డి, నాగేల్లి స్వామి, పెరుమళ్ళ ఇమాన్యుల్, పెరుమాండ్ల కొర్నెల్, వడ్డేపల్లి కోటయ్య, జాగిరపు లక్ష్మీనారాయణ, పాండవుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలోకి ఆలస్యంగా నైరుతి రుతుపవనాలు..!



**హైదరాబాద్, మే 17:** ఈసారి తెలంగాణ నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశిస్తాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. జూన్ మొదటి వారంలో రాష్ట్రంలోకి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. గత ఏడాదితో పోలిస్తే రుతపవనాల రాక 4 నుంచి 5 రోజులు ఆలస్యం కానుంది. ఈ నెల 26న కేరళ తాకనున్న రుతుపవనాలు, ఆ తర్వాత సాధారణంగా 4 నుంచి 7 రోజుల్లో తెలంగాణలోకి ప్రవేశిస్తాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులు బంగాళాఖాతం అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. ఇవి మరింత ముందుకు సాగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నా యని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణ సమాచారంఇదిలావుంటే రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమో దవు తున్నాయి. శనివారం అదిలాబాద్‌లో అత్య ధికంగా 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఉత్తర తెలం గాణ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆదివారం జోగలాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవీదేవిపై అనుచిత ఆరోపణలు.. చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్, మే 17:** బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి జస్టిస్ టీ.మా ధవీదేవిపై సోషల్‌మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తన కొడుకును కాపాడుకునేందుకు ఆమెను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రలోభ పెడుతున్నారనే ఆరోపణలను కొట్టిపారేసింది. ఆ వార్తలు పూర్తిగా కల్పితమని.. అసత్య ప్రచారమని మండిపడింది. దీనిపై హైకోర్టు రిజిస్ట్రార్ బి.ఎస్. చిరంజీవి చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.బండి భగీరథ్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే జడ్జి మాధవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్టు ఇస్తారని సోషల్‌మీడియాతో పాటు మెయిన్‌స్ట్రీమ్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగిందని ఫిర్యాదు లేఖలో ఆయన పేర్కొన్నారు. దీనివల్ల న్యాయవ్యవస్థపై ప్రజ లకు అపనమ్మకం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పలు సోషల్ మీడియా పోస్టులను ఆధారంగా చూపిస్తూ ఆయన లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ వ్యవ హారంపై ఐటీ యాక్ట్, బీఎన్ఎస్‌లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకో వాలని కోరారు. మే 15వ తేదీన హైకోర్టు రిజిస్ట్రార్ రాసిన లేఖ ఇప్పుడు రాజకీయ, న్యాయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఇక.. బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్ సందర్భంగా కూడా ఈ



దుష్ప్రచారంపై జస్టిస్ మాధవీదేవి విచారం వ్యక్తం చేశారు. కేసు విచారణను తాను కొనసాగించడంపై ఎవరికైనా చిన్నపాటి అభ్యంతరం ఉన్నా వెంటనే చెప్పాలని, విచారణ నుంచి తప్పుకో వడానికి వెనుకాడబోనని స్పష్టం చేశా రు.విచారణ ప్రారంభానికి ముందే న్యాయమూర్తి.. ఈ కేసులో వాదనలు వినిపించడానికి వచ్చిన న్యాయవాదులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.బాధితురాలి తరపు సీనియర్ న్యాయవాది పప్పు నాగేశ్వరరావు, పిటిషనర్ తరపు న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూ డా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. 'మీలో ఎంతమంది సోషల్ మీడియాలో ఉన్నారు? అకడ జరుగుతున్న స్మియర్ క్యాంపెయిన్ (దుష్ప్రచారాన్ని) గమనించారా?అని జస్టిస్ మాధవీదేవి ప్రశ్నించారు. తనపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తూ, తప్పుడు ఉద్దేశాలను ఆపాదిస్తూ ప్రచారం జరగడం బా ధాకరమని వాపో యారు. 'కొందరు నన్ను ప్రభావితం చేస్తు న్నారంటూ తప్పు డు ప్రచారం చేస్తు న్నారు. నాకు వ్యక్తంచేశారు.

## అటవీ సంపదను దోచుకుంటున్నారు.. ఆదివాసీలను వదిలేశారు: ప్రొఫెసర్ హరగోపాల్..

**హనుమకొండ:** భారతదేశ స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఆదివాసీలు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నారని పౌర హక్కుల ఉద్యమ నేత, ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివాసీల చరిత్ర అంతా పోరాటమయం అని చెప్పారు. అడవులను కాపాడేందుకు వారు ఇప్పటికీ పోరాటాలు చేస్తూనే ఉన్నారని ఆయన పేర్కొన్నారు.హనుమకొండలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఐక్యత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ వెంకట నారాయణ, ఆదివాసీ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్, ఆదివాసీ సంఘాల నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ.. ఆదివాసీల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని అన్నారు. అభివృద్ధి కంటే అణచివేతనే కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి హామీలు ఇచ్చారే కానీ, పాలకులు ఏనాడూ వాటిని అమలు చేయలేదని ఆరోపించారు. అటవీ సంపదను దోచుకు పోతున్న వారే తప్ప, ఆదివాసీలకు భరోసా ఇచ్చే వారు లేకుండా పోతున్నారని చెప్పారు.ఖనిజ సంపదను తరలించుకుపోతున్నారే కానీ, అడవి బిడ్డల అభ్యున్నతిని విస్మరిస్తున్నారని హరగోపాల్ మండిపడ్డారు. పెట్టుబడిదారులకు పాలకులు కొమ్ముకాస్తున్నారని, ఆదివాసీలను అణచివేతకు గురిచేస్తున్నారని ఆగ్రహించారు. ఆదివా సీలందరూ ఎలాంటి స్వార్థం లేని వారని, అందుకే అడవులు అంతరించిపోకుండా



కాపాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ఆదివాసీలు అందరూ సంఘటితమై పాలకులను నిలదీయాలని ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపునిచ్చారు.

## జడ్చర్లలో యువతి గొంతు కోసిన ప్రేమోన్మాది మృతి



**మహబూబ్‌నగర్ జిల్లా:** జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలో యువతి గొంతు కోసి దారుణంగా హత్యచేసిన ప్రేమోన్మాది మృతిచెందాడు. స్థానికుల దాడిలో తీవ్రంగా గాయపడిన యువకుడు మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున ప్రాణాలు విడిచాడు.స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాం తంలో నివాసముంటున్న వైష్ణవి (24) అనే యు వతి జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లోని ఎస్వీకేఎం పాఠశాలలో ఏడాదికాలంగా రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తున్నది. రోజువారీగా శనివారం సాయంత్రం పాఠశాల డ్యూటీ ముగించుకొని ఇంటికి బయలుదేరింది. ఈ క్రమంలో గత కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడు అప్పటికే వైష్ణవి ఇంటికి సమీపంలో కాపుకాసి ఒంటరిగా వెళ్తున్న వైష్ణవిని అడ్డగించి కత్తితో గొంతు కోశాడు. గొంతు, కడుపు భాగాల్లో విచక్షణా రహితంగా పొడవడంతో తీవ్ర రక్తస్రావమై వైష్ణవి అక్కడిక్కడే మృతి చెందింది. వెంటనే స్థానికులు గుర్తించి యువకుడిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. స్థానికుల దాడిలో సదరు యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వ దవా ఖానకు తరలించారు.

## మొయినాబాద్ జంట హత్యల కేసు.. అప్పు తీర్చమని అడిగినందుకు..

**మొయినాబాద్, మే 17:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పరిధిలో కలకలం రేపిన జంట హత్యల కేసులో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం అప్పుగా తీసుకున్న డబ్బును తిరిగి చెల్లించమని ఒత్తిడి చేసినందుకు ఇద్దరు మహిళలను అత్యంత కిరాతకంగా అంతమొందించినట్లు పోలీసులు నిర్ధారించారు. నమ్మించి ప్రాణాలు తీసిన ఈ ఘోర ఉదంతం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. పోలీసుల కథనం మేరకు.. ప్రధాన నిందితురాలైన కరీమాబేగం బాధితుల వద్ద పెద్ద మొత్తంలో అప్పు తీసుకుంది. గత కొంతకాలంగా ఆ డబ్బును తిరిగి ఇవ్వాలని బాధితులు ఆమెపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో ఎలాగైనా వారిని అంతం చేయాలనుకుంది. అందుకోసం కరీమాబేగం పక్కా స్కెచ్ వేసింది. బాకీ ఉన్న డబ్బులు మొత్తం ఒకేసారి చెల్లిస్తానని నమ్మబలికి, బాధితులిద్దరినీ మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌కు రప్పించింది.డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికిన కరీమా బేగం.. బాధితులిద్దరినీ మొయినా




బాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌కు పిలిపించింది. ఈ ఘాతుకానికి పాల్పడేందుకు కరీమాబేగం తన ఇద్దరు ప్రియులైన రెహమాన్, నయీమ్‌లను రంగంలోకి దించింది. ఫామ్‌హౌస్‌కు చేరుకున్న ఇద్దరు మహిళలపై నిందితులు ముగ్గురూ కలిసి ఒక్కసారిగా దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాలను అక్కడే దాచిపెట్టి పరారయ్యారు. బాధితుల అదృశ్యంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు కరీమా బేగం కదలికలపై అనుమానం వచ్చింది. ఈ క్రమంలోనే కరీమాబేగంతో విచారించారు.

## రూ.2.5లక్షలిస్తే కిడ్నీలు.. లక్షన్నర వసూలు.. నిమ్స్ దవాఖాన వార్డ్ బాయ్ మోసం

**హైదరాబాద్, మే 17:** నిమ్స్ దవాఖానలో కిడ్నీ బ్రోకర్ అవతా రమెత్తిన ఓ వార్డు బాయ్ ఉదంతం వెలు గుచూసింది. కిడ్నీలు ఇప్పిస్తానంటూ ఇద్దరు డయాలిసిస్ రోగులకు ఆశచూపగా, వారిలో ఒకరు రూ.1.50 లక్షల నగదు ఇచ్చారు. ఎన్నిరోజులు గడిచినా దాట వేస్తుండటంతో బాధితుడు దవాఖాన ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో గుట్టు రట్టయ్యింది.వరంగల్ జిల్లాకు చెందిన మహ్మద్ సాబీర్ (43)కు రెండు మూత్రపి ండాలు చెడిపోవ డంతో 2023 నుంచి డయాలసిస్ చేయిం చుకు ంటున్నాడు. అదే ఏడాది నవంబర్‌లో వీరస్వామి అనే వ్యక్తి ద్వారా వార్డుబాయ్ నాగరాజు పరిచయ మయ్యాడు. తాను నిమ్స్ రేడి యాలజీ విభాగంలో ఉద్యోగినని, నెలరోజుల్లో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌కు ఏర్పాటు చేయిస్తానని నమ్మబలికాడు. మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్స కోసం రూ.2.50 లక్షలు ఖర్చవుతుందని నమ్మించడంతో బాధితుడు వివిధ రూపాల్లో రూ.1.50 లక్షలు చెల్లిం చాడు.ఈ విషయాన్ని అతని సోదరుడు అమ్జద్ దృష్టికి తీసుకురాగా, మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు జీవన్‌దాన్ ద్వారానే సాధ్య మవుతుందని, ఎలాంటి రుసుము వసూలు చేయరని చెప్పడంతో ఈ విషయాన్ని వైద్యుడి దృష్టికి తీసుకెళ్లి నిర్ధారించుకోవడంతో నాగ రాజు చేసిన మోసాన్ని గ్రహించాడు. తక్షణమే యాజమాన్యానికి జరిగిన మోసాన్ని లేఖ రూపంలో వివరించాడు. దీంతో యాజ మాన్యం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశిం చడంతోపాటు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది.



నిందితుడు నాగరాజును అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్టు తెలిసింది.మూడేండ్లుగా దందా? వార్డు బాయ్ నాగరాజు కేవలం సాబీర్‌నే కాకుండా మరోవ్యక్తితో సైతం కిడ్నీ విషయమై బేరసారాలాడినట్టు తెలిసింది. అందుకు సంబంధించిన వీడియో ఒకటి బయటకొచ్చింది. అందులో 'మీ ఇద్దరికీ కిడ్నీలు ఇప్పించే బాధ్యత నాదే.. నా పేరు నాగరాజు రేడియాలజీ విభాగం ఉద్యోగిని' అని చెబుతున్న వీడియోను బాధిత కుటుంబ సభ్యుల్లో ఒకరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి అతని మోసాన్ని బట్టబయలు చేశారు. కిడ్నీల బేరసారాల ఘటనలో పెద్దల హస్తం కూడా ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత మూడేండ్లుగా ఈ వ్యవహారం నడుస్తున్నా ఇప్పటివరకు పై అధికారుల దృష్టికి వెళ్లకపో వడంపై అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. కిడ్నీలు ఇప్పిస్తామంటే ఎవరినీ నమ్మవద్దని, ఏ ఒక్కరికీ డబ్బులు ఇచ్చి మోస పోవద్దని నిమ్స్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీభూషణ్ రాజు సూచించారు. డయాలసిస్ చేసుకుంటున్న రోగులకు జీవన్‌దాన్ ద్వారా మాత్రమే ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు పేర్కొన్నారు.

## మళ్లీ తెరపైకి 'ఐబొమ్మ'.. ఫిలింఛాంబర్ ఫిర్యాదుతో కలకలం

**హైదరాబాద్, మే 17 :** తెలుగు సినీ పరిశ్రమను మరోసారి కలవరపెడుతూ 'ఐ బొమ్మ' వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. పైరసీ వెబ్‌సైట్ల ద్వారా కొత్త సినిమాలను అక్రమంగా విడుదల చేస్తున్నారంటూ ఫిలిం ఛాంబర్ ఈరోజు (ఆదివారం) సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముఖ్యంగా 'ఐ బొమ్మ', 'బప్పం టీవీ' పేర్లతో నడుస్తున్న వెబ్‌సైట్లు తాజాగా విడుదలైన పలు సినిమాలను ఆన్‌లైన్‌లో లీక్ చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఫిలిం ఛాంబర్ అధికారికంగా ఫిర్యాదు చేయగా, సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సినిమా పరిశ్రమకు భారీ నష్టం కలిగించేలా పైరసీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సినీవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.నాకు ఎలాంటి సంబంధం




లేదు: రవిఇదిలా ఉంటే, గతంలో 'ఐ బొమ్మ' పేరుతో సంబంధం ఉన్నట్లు ప్రచారం జరిగిన ఇమంది రవి అనే వ్యక్తి స్పందించారు. ప్రస్తుతం కొత్తగా వచ్చిన 'ఐ బొమ్మ' వెబ్‌సైట్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తన పేరును, 'ఐ బొమ్మ' బ్రాండ్‌ను దుర్వినియోగం చేస్తూ కొందరు నేరగాళ్లు కొత్త వెబ్‌సైట్‌ను సృష్టించారని ఆరోపించారు.ఇటీవల విడుదలైన పలు తెలుగు సినిమాలు ఆన్‌లైన్‌లో లీక్ కావడంతో నిర్మాతలు, దర్శకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలు థియేటర్లలో విడుదలైన కొద్ది గంటల్లోనే పైరసీ వెబ్‌సైట్లలో కనిపించడం వల్ల కలెక్షన్లపై ప్రభావం పడుతోందని సినీ పరిశ్రమ చెబుతోంది.పోలీసుల చర్యలు..సైబర్ క్రైమ్ పోలీసులు ప్రస్తుతం 'ఐ బొమ్మ' , 'బప్పం టీవీ' వెబ్‌సైట్ల నిర్వాహకులను గుర్తించే పనిలో ఉన్నారు. ఈ సర్వర్లు ఎక్కడ నుంచి ఆపరేట్ అవుతున్నాయి?, వెబ్‌సైట్ల వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. సినీ పరిశ్రమ ప్రతినిధులు పైరసీని అరికట్టేందుకు కఠిన చట్టాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరోవైపు ప్రేక్షకులు కూడా థియేటర్లలో లేదా అధికారిక ఓటీటీ వేదికల్లోనే చేస్తున్నాయి.

## నల్లగొండలో ఘోరం.. కళ్లలో కారం చల్లి తల్లీకూతురి దారుణ హత్య

**ఇబ్రహీంపేట, మే 17:** నల్లగొండ జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో గుర్తుతెలియని దుండగులు నడిరోడ్డుపై ఘోరానికి ఒడిగట్టారు. తల్లీకూతురిని అత్యంత కిరాతకంగా హతమార్చడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతులను రుద్రాక్ష సుమ లత, ఆమె కుమార్తె లావణ్యగా పోలీసులు గుర్తిం చారు. పక్కా పథకం ప్రకారం దాడి చేసిన హంతకులు.. కళ్లలో కారం చల్లి హత్య చేసినట్లు తెలిసింది.ఈ జంట హత్యల వెనుక భూతగాదాలే ప్రధాన కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కొంతకాలంగా మృతుల కుటుంబానికి, మరికొందరికి మధ్య భూవివాదాలు నడుస్తున్నట్లు సమాచారం. పాత కక్షలను మనసులో పెట్టుకుని, ఒంటరిగా దొరికిన




సమయంలో దుండగులు ఈ ఘాతు కానికి పాల్పడినట్లు తెలుస్తోంది. స్థాని కుల నుంచి సమాచారం అందుకున్న పోలీ స ులు వెంటనే ఘటనా స్థలానికి చేరు కున న్నా రు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తర లించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక




**హైదరాబాద్ :** వాతావరణ శాఖ తెలుగు రాష్ట్ర ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది . వారం రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు అధిక ఉష్ణోగ్రతలు నమో దయ్యే అవకా శముందని వెల్లడించింది. నగటు ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటే ప్రమాదం ఉందని, వడ గాలులు వీచే అవకాశముందని ,ఉద యం 10.30 నుంచి సా యంత్రం 4 గంటల మధ్య బయటకు వెళ్లొదని స్పష్టం చేశారు. ఎండల తీవ్రత కారణంగా ఆదివారం 16 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. సోమవారం ఏడు జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమో దయ్యే అవకాశముందని తెలిపారు .

## బండి భగీరథ్ కేసులో హైకోర్టు జడ్జిపై ట్రోలింగ్.. కేసు నమోదు

**హైదరాబాద్, మే17:** పోక్సో కేసులో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ అరెస్టయ్యారు. అతడికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే మహిళాజడ్జి జస్టిస్ మాధవీ దేవిపై సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ ఆరోపణలపై చార్మినార్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి.. చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్ అరెస్ట్‌కు రంగం సిద్ధమైంది. దీంతో అతడు ముందస్తు బెయిల్, అరెస్ట్ నుంచి రక్షణ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. వీటిని హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే.అయితే ఈ కేసు విచారణలో బండి భగీరథ్‌కి ముందస్తు బెయిల్




మంజూరు చేస్తే.. జస్టిస్ మాధవీ దేవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్ట్ ఇస్తారంటూ సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తాయి. ఈ బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా ఈ అంశాలను మహిళా జడ్జి జస్టిస్ మాధవీ దేవి స్వయంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది.దీని వల్ల న్యాయ వ్యవస్థపై ప్రజలకు అపనమ్మకం ఏర్పడుతుందని హైకోర్టు రిజిస్ట్రార్ వ్యాఖ్యానించారు. మహిళా జడ్జి జస్టిస్ మాధవీ దేవిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో చేసిన విమర్శలను ఆధారాలతో సహా చార్మినార్ పోలీసులకు హైకోర్టు రిజిస్ట్రార్ అందజేసి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
మరోవైపు బండి భగీరథ్ పోక్సో కేసులో బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రుల ఫొటోలు, వీడియోలు వైరల్ చేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కొన్ని సోషల్ మీడియా చానళ్లు.. బాధిత కుటుంబ వివరాలన బహిర్గతమయ్యేలా.. ఫొటోలు, వీడియోలు ప్రసారం చేశాయి. ఇవి వైరల్‌గా మారడంతో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 'డార్లింగ్.. నీ కోసం పేపర్ లీక్ చేస్తా'.. విద్యార్థినితో ప్రొఫెసర్ ఆడియో లీక్




ఢిల్లీ :నీట్ పేపర్ లీక్ వ్యవహారం ఇప్పుడు దేశం మొత్తం తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ.. ఈ ఘటనకు సంబంధించి అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఓ ప్రొఫెసర్.. ఒక విద్యార్థినితో మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియో లీక్ అయింది. అందులో ఆ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా మాట్లాడిన ఆ ప్రొఫెసర్.. డార్లింగ్.. నీ కోసం పేపర్ లీక్ చేస్తా అంటూ పేర్కొనడం గమనార్హం. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అతడిని అరెస్ట్ చేసి విచారణ జరుపు తున్నారు. దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న నీట్ యూజీ పేపర్ లీక్ ఘటనలో దర్యాప్తు ముమ్మరం అయింది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన నిందితులను ఒక్కొక్కరుగా పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. నీట్ పేపర్ తయారీ దగ్గరి నుంచి.. లీక్ కావడం వరకు అన్ని స్థాయిల్లో అవకతవకలకు పాల్పడిన నింది తులను పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే చిన్న చిన్న ఆధారాలను కూడా వదలకుండా.. విచారణ జరుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పరీక్షలకు ముందు ఓ ప్రొఫెసర్ విద్యార్థినితో అసభ్యకరంగా మాట్లాడినట్లు ఆరోపణలు రాగా.. విచారణ చేపట్టిన పోలీసులు ఆ ప్రొఫెసర్‌ను అరెస్ట్ చేశారు. అయితే ఈ ఘటన నీట్ పేపర్ లీకేజీకి సంబంధం లేకపోయినా.. విద్యార్థినిని వేధించడం, పేపర్ లీక్ చేస్తానని చెప్పడం వంటి వాటిపై దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఒక ప్రొఫెసర్.. విద్యార్థినిపై వేధింపులకు దిగాడు. ఫోన్‌లోనే అసభ్యకరంగా మాట్లాడుతూ.. ఆమెను తీవ్ర మానసిక వేదనకు గురి చేశాడు. లఖ్‌నవూ యూనివర్సిటీకి చెందిన 40 ఏళ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ పరమ్‌జిత్ సింగ్ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో.. దాని ఆధారంగా పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. బీఎస్సీ విద్యార్థినితో మాట్లాడిన పరమ్‌జిత్ సింగ్.. ఆమెను తన వద్దకు రప్పించుకునేందుకు అన్ని రకాల ప్రయ త్నాలు చేశాడు. అంతేకాకుండా డార్లింగ్.. నీకోసం పేపర్ లీక్ చేస్తా అంటూ ఫోన్ కాల్‌లోనే మాట్లాడటంతో వ్యాఖ్యలు చేశారు. అయితే ఎగ్జామ్స్‌కు ముందు తన వద్దకు రావాలని, తనను కలవాలని ఆ ప్రొఫెసర్.. విద్యార్థినిపై వేధింపులకు దిగాడు. అయితే తాను పరీక్షల కోసం బాగా చదువుకున్నానని.. సిలబస్ మొత్తం కూడా పూర్తి చేశానని ఆ విద్ధ?ర్థిని సమాధానం ఇచ్చింది. అయినప్పటికీ పరమ్‌జిత్ సింగ్ నుంచి ఆమెకు వేధింపులు ఆగలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆ యువతి.. లఖ్‌నవూ యూనివర్సిటీ అధికా రులకు పరమ్‌జిత్ సింగ్‌పై ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలోనే యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు.. పరమ్‌జిత్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. మరోవైపు.. ఆ విద్యార్థిని కోసం పేపర్ లీక్ చేస్తానని ప్రొఫెసర్ చెప్పిన మాటలతో అలర్ట్ అయిన లఖ్‌నవూ యూనివర్సిటీ.. ఈ మొత్తం ఘటనపై నిజానిజాలు తేల్చేందుకు నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. అయితే అరెస్ట్ తర్వాత స్పందించిన పరమ్‌జిత్ సింగ్.. యూ నివర్సిటీ అంతర్గత రాజకీయాల్లో తనను ఇరికించి బలి పశువును చేశారని ఆరోపి ంచారు. గత కొన్ని రోజులుగా నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం దేశం మొత్తం తీవ్ర సం చలనం రేపుతున్న వేళ.. లఖ్‌నవూ యూ నివర్సిటీ ప్రొఫెసర్‌పై ఇలాంటి పేపర్ లీక్ ఆరో దుమారం రేపుతోంది.

## మోదీ అప్పీల్‌తో అధికారుల విదేశీ పర్యటనలపై గోవా సర్కార్ నిషేధం



పనజీ: ప్రజలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తిపై బీజేపీ సారథ్యంలోని గోవా ప్రభు త్వం తక్షణ చర్యలు చేపట్టింది. ప్రభుత్వాధికారుల విదేశీ పర్యటనలపై నిషేధం విధించింది. ఇప్ప టికే ప్రభుత్వ ఆమోదం లభించిన అన్ని విదేశీ పర్యటనలను రద్దు చేస్తున్నట్టు గోవా ముఖ్య మంత్రి ప్రమోద్ సావంత్ ప్రకటించారు. ఈమేరకు ప్రభుత్వ కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకూ ఈ నిషేధం అమల్లో ఉంటుందని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పర్యాటక ప్రాంతం కావ డంతో గోవాలోని పలు శాఖల అధికారులు తరచు స్టడీ టూర్స్ కోసం విదేశాలకు వెళ్తుంటా రు. విదేశీ పర్యటనలకు టూరిజం శాఖ ఎక్కువ మొత్తాన్ని వెచ్చిస్తూ ఉంటుంది. సీనియర్ అది ,కారులు ఎక్స్‌పోలు, ట్రావెల్ మీట్స్ కోసం విదే శాలకు వెళ్తుంటారు. వ్యక్తిగత భద్రత సగానికి తగ్గింపుప్రధానమంత్రి పిలుపు మేరకు ప్రమోద్ సావంత్ తన భద్రతా కాన్వాయ్‌ను కూడా సగానికి సగం తగ్గించారు. ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగానికి నిర్ణయం ఆదేశాలిచ్చారు.

## యూపీలో బుల్డోజర్ యాక్షన్... 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత షురూ



లఖ్‌నవూ: ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో అక్రమ కట్టడాల కూల్చివేతకు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ మరోసారి 'బుల్డోజర్ యాక్షన్'కు దిగింది. జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయం వెలుపల 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత పనులు అదివారంనాడు ప్రారంభం కావడంతో ఒకింత ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాత హైకోర్టు కాంప్లెక్స్, సెషన్స్ కోర్టు, రిజిస్ట్రీ కార్యాలయం, డీఎం కార్యాలయం సమీపంలోని అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో తొలగిస్తున్నారు.

ఛాంబర్ల అక్రమ నిర్మాణాలపై ప్రజాప్ర యోజనాల వ్యాజ్యం దాఖలు కావడంతో వాటి కూల్చివేతకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. అక్రమ కట్టడాలను మున్సిపల్ కార్పొరేషన్ గుర్తించి వాటిపై గత మంగళవారంనాడు నోటీసులు అంటించింది. మే 16వ తేదీలోగా ఆక్రమ ణదారులు ఆ కట్టడాలను తొలగించాలని ఆదేశించింది. లాయర్ల నిరసన.. స్వల్పంగా లాఠీచార్జి స్వాస్థ్య భవన్ క్రాసింగ్ వద్ద కూల్చివేత డ్రైవ్ ప్రారంభం కావడంతో లాయర్లు నిరసనకు దిగారు. కూల్చివేతలను నిలిపివేయాలంటూ బుల్డోజర్లను అడ్డుకుని బైఠాయించారు. అఖండ రామాయణ పఠనం సాగించారు. ఆందో ళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అనంతరం కూల్చి వేతల ప్రక్రియ ప్రారంభమైంది. నిరస నల్లో బ్రాహ్మణులపై పోలీసులు లాఠీలు ఝులిపించారని పలువురు లాయర్లు ఆరోపించారు .లఖ్‌నవూ సెషన్స్ కోర్టులో 27,000 మంది లాయర్లు ఉండగా, పరిమిత సంఖ్యలో మాత్రమే ఛాంబర్లు ఉన్నాయి. దీంతో రిజిస్ట్రీ కార్యాలయం మార్గంలోని ఒక డ్రైనేజీని ఆక్రమించి లాయర్లు ఛాంబర్లు నిర్మించినట్టు ఆరోపణలున్నాయి. అయితే నోటీసుల తర్వాత చాలామంది లాయర్లు తమ ఛాంబర్లను స్వచ్ఛందంగా తొలగించారు. కాగా, హైకోర్టు ఆదేశాల ప్రకారమే తాము అక్రమ కట్టడాల కూల్చివేతలు చేపట్టామని, తమకు సహకరించాల్సిందిగా లాయర్లను కోరామని, తగినంత పోలీసు బలగాలను మోహరించామని డీసీపీ (వెస్ట్) కమలేష్ దీక్షిత్ తెలిపారు.

## కాంగ్రెస్ ఆఫీస్‌లో విచిత్ర దొంగతనం.. ఛీ ఛీ అవి కూడానా.. ఐ లవ్ యూ అని రాసి వెళ్లిన దొంగలు

ఢిల్లీ :కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో దొంగతనం జరిగింది. ఆఫీసులో ఏర్పాటు చేసిన నల్లాలకు ఉండే ట్యాప్‌లను దొంగలు ఎత్తుకెళ్లిపోయారు. అంతటితో ఆగకుండా అక్కడ ఐ లవ్ యూ అని రాసి వెళ్లారు. ఇక ఆ కాంగ్రెస్ ఆఫీసులో చోరీ జరగడం ఇది మూడోసారి కావడం గమనార్హం. పదే పదే తమ ఆఫీసులో దొంగతనం జరగడం పట్ల హస్తం పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఈ విచిత్ర దొంగతనం ఎక్కడ జరిగింది. ఆ సంగతులేంటో ఈ స్టోరీలో చూద్దాం. కొన్ని కొన్ని దొంగతనాలు చాలా వింతగా ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు.. భారీ దొంగతనానికి వచ్చి దొంగలు చిల్లర సామాన్లు ఎత్తుకుపోవడం మనం చూస్తూ ఉంటాం. ఇలాంటి దొంగతనాలు చూసినపుడు, వాటి గురించి విన్నప్పుడు అయ్యో అనడం మానేసి పొట్ట చెక్కలయ్యేలా నవ్వు వస్తుంటుంది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ దొంగతనం ఇప్పుడు ఇదే రకంగా మారింది. ఆఫీసులోని నల్లా ట్యాప్‌లు చోరీకి గురి కావడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఛత్తీస్‌గ ఢ్‌లోని అంబికాపూర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఈ వింత చోరీ జరిగింది. ఆఫీసులోని బాత్రూంలలో ఏర్పాటు చేసిన 72 స్టీల్ నల్లా ట్యాప్‌లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అయితే ఇప్పటికే ఈ ఆఫీసులో రెండు సార్లు దొంగతనాలు జరిగాయని.. ఇప్పుడు జరగడం ముచ్చటగా మూడోసారి అని కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పారు. అయితే అంబికాపూర్ నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతమైన గాంధీ చౌక్ సమీపంలోని రాజీవ్ భవన్‌లో ఉన్న కార్యాలయంలో ఈ వరుస దొంగతనాలు జరగడంపై ఆ పార్టీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇక ఆ నీళ్ల ట్యాప్‌లను దొంగిలించిన తర్వాత దొంగలు బయటికి వెళ్లిపోయే ముందు (ఐ లవ్ యూ అంబికాపూర్) అంటూ రాసి వెళ్లడం గమనార్హం. ఈ ఘటనపై స్పందించిన కాంగ్రెస్ నేతలు.. అంబికాపూర్‌లో శాంతి భద్రతల పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో ఈ 3 దొంగతనాలు వెల్లడిస్తున్నాయని.. అదే సమయంలో పోలీసులు, నగరంలో భద్రతా పరిస్థితులపైనా తీవ్ర విమర్శలు చేశారు. ఇక ఈ ఘటన జరిగిన తర్వాత ఆ పార్టీ ఆఫీసును పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు బాలకృష్ణ



పాఠక్.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయికి బానిసైన వ్యక్తులు లేదా సంఘ వ్యతిరేక శక్తులే ఈ చోరీలకు పాల్పడి ఉం టారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అంబికాపూర్ నగరంలో నేరాలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయని.. పోలీసులు నిర్వహిస్తున్న రాత్రి గస్తీ కేవలం పేరుకే పరిమితమైందని ఆరోపించారు. నగరంలోని రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకో భద్రత లేకపోతే.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నేతల ఫిర్యాదుతో ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. వీలైనంత తొందర్లో దొంగలను పట్టుకుంటామని తెలిపారు. ఈ ఘటన ఇప్పుడు స్థానికంగా తీసింది.

## భారత్‌లో తొలిసారి పట్టుబడిన 'జీహాదీ' డ్రగ్.. యుద్ధానికి, దీనికి లింకేంటి?

ఢిల్లీ :అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణాపై భారత ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. డ్రగ్స్ మాఫియాను అరికట్టడానికి అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం కోసం భారత్ తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో ఓ ప్రాంతంలో మే 11న సోదాలు నిర్వహించిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో భారీ ఎత్తున డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. అక్కడ ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకోగా.. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో దాదాపు 200 కిలోల జిహాదీ డ్రగ్ పట్టుబడింది. దేశంలో తొలిసారి భారీ ఎత్తున జీహాదీ డ్రగ్ పట్టుబడింది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా వివాదాస్పద సింథటిక్ డ్రగ్ ' క్యాప్టగన్ 'ను స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శనివారం ప్రకటించారు. 'ఆపరేషన్ రేజ్‌పిల్'లో భాగంగా నిర్వహించిన సోదాల్లో దాదాపు రూ.182 కోట్ల విలువైన 'క్యాప్టగన్' ట్యాబ్లెట్లను గుర్తించినట్టు తెలిపారు. ఢిల్లీలోని నెబ్ సరాయ్ ప్రాంతంలో ఎన్సీబీ మే 11న ఈ ఆపరేషన్ నిర్వహించింది. ఢిల్లీలో 31.5 కిలోల క్యాప్టగన్ టాబ్లెట్లు దొరికాయని, వీటిని చపాతీ కటింగ్ మెషీన్‌లో రహస్యంగా దాచిపెట్టారని అన్నారు. జెడ్డా, సౌదీ అరేబియా గల్ఫ్ దేశాలకు ఈ డ్రగ్స్‌ను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించినట్లు అమిత్ షా తెలిపారు. అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణాతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సిరియా పౌరుడ్ని అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. టూరిస్ట్ వీసాపై 2024 నవంబరు 11న భారత్‌కు వచ్చాడని, జనవరి 1, 2025తో గడువు ముగిసినా అక్రమంగా దేశంలో ఉన్నట్టు గుర్తించారు. అతడి ఇచ్చిన సమాచారం ఆధారంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్‌లో మే 14 సోదాలు నిర్వహించి, మూడు బ్యాగుల్లో దాచిన 196.2 కిలోల టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టినట్టు పేర్కొన్నారు.

అత్యంత చౌక ధరకు లభించే 'క్యాప్టగన్'ను 'జిహాదీ డ్రగ్', 'పేదవాడి కొకైన్'గా పిలుస్తారు. పశ్చిమాసియా దేశాలు, యుద్ధ ప్రాంతాల్లో ఈ డ్రగ్‌ను ఎక్కువగా వినియోగిస్తారు. సిరియా అంతర్యుద్ధం సమయంలో ఐసిస్ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున దీనిని ఉపయోగించారు. ఈ డ్రగ్‌ను తీసుకుంటే ఎక్కువ గంటలు నిద్ర లేకుండా ఉండటం, అలసట, భయం



లేకపోవడం వంటి ప్రభావాలను కలిగిస్తుంది. అందుకే దీనిని 'జిహాదీ డ్రగ్' అని అంటారు. 1960 దశకంలో దృష్టిలోపం, నార్కోలెప్సీ ఉన్న రోగులకు చికిత్సలో ఈ ఔషధాన్ని ఉపయోగించేవారు. అయితే, దీనిని ఉపయోగిస్తే ఆ మత్తు అలవాటుగా మారుతుందని చాలా దేశాలు నిషేధించాయి. కానీ ఇది అసలైంది కాదు. ప్రస్తుతం బ్లాక్ మార్కెట్‌లో మాత్రమే లభిస్తోంది. ఈ డ్రగ్‌లో రహస్యంగా యాంఫెటమైన్, మెతాంఫెటమైన్ వంటి హానికారక రసాయనాలను కలుపుతున్నారు. ఈ డ్రగ్ తీసుకున్న తర్వాత కొద్దిసేపు ఉత్సాహంగా ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా తీవ్ర మానసిక సమస్యలు, హింసాత్మక ప్రవర్తన వంటి దుష్పరిణామాలను కలిగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈక్వెడార్ నుంచి వచ్చిన ఒక కంటైనర్‌లో దాచి ఉంచిన 349 కిలోగ్రాముల కొకైన్‌ను ముంబయిలో ఇటీవల పట్టుబడిన నేపథ్యంలో తాజా ఘటన ప్రాధాన్యతను సంతరించుకుంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కోసం అంతర్జాతీయ సిండికేట్లు వాణిజ్య సరుకులను, కంటైనర్ల ద్వారా జరిగే వ్యాపార మార్గాలను వినియోగించు కుంటున్నారనడానికి ఇదో ఉదాహరణ. ఈ సిండికేట్‌కు సంబంధించిన సేకరణ మూలాలు, ఆర్థిక మరియు హవాలా సంబంధాలు, లాజిస్టిక్స్ మధ్యవర్తులు, అంత ర్జాతీయ స్వీకర్తలు, మరియు విస్తృత అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను గుర్తించడానికి ఎన్‌సిబి ఒక సమగ్ర దర్యాప్తును ప్రారం భిం చింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరి యు దుర్వినియోగం అనే ప్రపంచ సమస్యకు సామూహిక ప్రతిస్పందనను నిర్ధారించడానికి, నిఘా సమాచార మార్పిడి, మాదకద్రవ్యాల కింగ్‌పిన్‌ల అప్పగింత, మరియు మాదకద్రవ్య ఉగ్రవాదం, డ్రగ్ కార్టెల్స్‌పై సమన్వయ చర్యల ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉంది.

## దారుణం.. తాగడానికి డబ్బులు ఇవ్వలేదని యువకుడి తలలో..



లక్నో, మే 17: ఉత్తర్‌ప్రదేశ్‌లో దారుణ సం ఘటన చోటుచేసుకుంది. మద్యం కొను క్కో డానికి డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో యువ కుడిపై దాడి చేశారు అతడి మిత్రులు. అత్యంత పాశవికంగా యువకుడి తలలో మేకు కొట్టారు. తీవ్రంగా గాయపడ్డ యువకుడు ప్రస్తుతం ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్నాడు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. అలీగఢ్ జిల్లాలోని షాపూర్ కుతుబ్ గ్రామానికి చెందిన ఓ యువకుడికి మే 15వ తేదీన అతడి మిత్రులతో గొడవ జరిగింది. మి తులు మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని యువకుడిని అడిగారు. ఇందుకు అతడు ఒప్పుకోలేదు. దీంతో వారు అతడితో గొడవ పెట్టుకున్నారు. విచక్షణా రహితంగా యువకుడిపై దాడి చేశారు. ఈ నేపథ్యంలోనే సుత్తె సాయంతో మేకును అతడి తలలో కొట్టారు. తీవ్రంగా గాయపడ్డ యువకుడిని కుటుం బస భ్యులు ఆస్పత్రికి తరలించారు. యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జవహార్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీసుకెళ్లమని అక్కడి డాక్టర్లు చెప్పారు. కుటుంబసభ్యులు అతడిని జవహా ర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీ సుకెళ్లారు. ప్రస్తుతం అక్కడే చికిత్స పొందుతు న్నాడు .సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. కుటుంబసభ్యులు ఇచ్చి న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ద ర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడి యాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో యువకుడు తలలో మేకుతో ఉన్న దృశ్యాలు ఉన్నాయి.

## కేరళం క్యాబినెట్ కూర్పు ఇదే.. సీఎం పదవి సహా కాంగ్రెస్‌కు 12 మంత్రి పదవులు



తిరువనంతపురం: కేరళలో కొత్త ప్రభుత్వం కొలువుతీరనుంది. కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఈనెల 18వ తేదీ సోమవారంనాడు ప్రమాణస్వీకారానికి సిద్ధమవుతోంది. క్యాబినెట్ కూర్పు కోసం చర్చలు తుదిదశకు చేరుకున్నాయి. మంత్రి పదవులకు సంబంధించి భాగస్వామ్య పక్షాలు విస్తృత చర్చల అనంతరం ఒక అవగాహనకు వచ్చినట్టు యూడీఎఫ్ వర్గాలు ఆదివారంనాడు తెలిపాయి. కేరళం కొత్త ప్రభుత్వంలో ముఖ్య మంత్రి పదవితో సహా కాంగ్రెస్‌కు 12 క్యాబినెట్ బెర్త్‌లు లభించనున్నాయి. యూడీఎఫ్ కీలక భాగస్వామి అయిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్)కు 5 మంత్రి పదవులు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్‌పీ), కేరళ కాంగ్రెస్ (జోసెఫ్), కేరళ కాంగ్రెస్ (జాకోబ్), సీపీఎంలకు ఒక్కొక్క మంత్రి పదవి దక్కనున్నట్టు చెబుతున్నారు. అయితే అధికారికంగా మంత్రుల జాబితాను ప్రకటించాల్సి ఉంది. ఇటీవల జరిగిన కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో 140 స్థానాలకు గాను యూడీఎఫ్ 102 సీట్లు గెలుచుకుని ఎల్డీఎఫ్ పదేళ్ల పాలనకు ఉద్వాసన పలికింది. ఎల్‌డీఎఫ్ కేవలం 35 సీట్లకు పరిమితమైంది. బీజేపీ 3 సీట్లలో విజయం సాధించింది.

## రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు.. రెండు కోచ్‌లు దగ్ధం

తిరువనంతపురం : నుంచి హజరత్ నిజాముద్దీన్ (ఢిల్లీ) వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. ఆదివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో రాజస్థాన్‌లోని కోటా దగ్గర షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అధికారులు అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది.. రైలు నుంచి ఆ బోగీలను వేరు చేశారు. బోగీల నుంచి ప్రయాణికుల్ని ముందుగానే కిందకు దించడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

మధ్యప్రదేశ్‌లో రైలు ప్రమాదం జరిగింది.. రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు కలకలం రేపాయి. త్రివేండ్రం నుంచి హజరత్ నిజాముద్దీన్ రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇవాళ తెల్లవా రుజామున కోటా రైల్వే డివిజన్ పరిధిలోని రత్లాం స్టేషన్ నుంచి రైలు బయల్దేరగా.. ఆలోట్- విక్రమ్‌గఢ్ రైల్వే స్టేషన్ల మధ్యలో ఏసీ కోచ్ నుంచి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. రైలు కోచ్‌లో నుంచి మంటలు రావడాన్ని గార్డ్ గమనించి వెంటనే లోకో పైలట్‌ను అలర్ట్ చేశారు. వెంటనే రైలును అక్కడే నిలిపి వేయగా.. రైల్వే పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. బోగీల్లోని ప్రయా ణికుల్ని అప్రమత్తం చేసి కిందకు దించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అంతకముందు బోగీల్లో నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు అంటుకోవడంతో ప్రయాణికులు భయంతో కేకలు వేశారు. రైల్వే అధికారులు వెంటనే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి మంటలు అంటుకున్న బోగీలను వేరు చేశారు. ఆ తర్వాత ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెబుతున్నారు. రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగిన ఘటన కారణంగా.. ఈ మార్గంలో వెళ్లే పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఏసీ బోగీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నారు.. రైల్వే శాఖ ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. రైల్వే సిబ్బంది సకాలంలో స్పందించడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.. పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రైలులో ఆన్‌బోర్డ్



గార్డు మంటలు చెలరేగుతున్న విషయాన్ని గమనించిన వెంటనే సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. ఆయన కొద్దిసేపు కూడా ఆలస్యం చేయకుండా మంటలంటుకున్న విషయాన్ని లోకోపైలట్‌తో పాటుగా రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చారు. రైల్వే గార్డు అత్యవసరంగా రైలును నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రైలు ఆగిన వెంటనే రైల్వే సిబ్బంది వేగంగా స్పందించి, మంటలు చెలరేగిన కోచ్‌ను రలు నుంచి వేరు చేశారు. దీంతో ప్రయాణికు లంతా సురక్షితంగా బయటపడ్డారని చెబుతున్నారు.


# టాలీవుడ్‌లో సరికొత్త మైథలాజికల్ థ్రిల్లర్.. మే 29న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న శ్రద్ధాదాస్ 'త్రికాల'!

భారతీయ సనాతన ధర్మంలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు, విస్మయం కలిగించే అంశాల నేపథ్యంలో తెరకెక్కిన సరికొత్త మైథలాజికల్ ఫిక్షనల్ థ్రిల్లర్ 'త్రికాల'. గ్లామరస్ బ్యూటీ శ్రద్ధాదాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం మే 29న ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదలకు సిద్ధమైంది. చాగంటి ప్రొడక్షన్ వారి సమర్పణలో ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, ప్రచార చిత్రాలు, పాటలు సినిమాపై అంచనాలను ఆకాశానికి చేర్చాయి. వైవిధ్యభరితమైన కథాంశంతో పాటు హై-క్వాలిటీ విజువల్ ఎఫెక్ట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఆకట్టుకుంటున్న 'త్రికాల' కథాంశంప్రపంచం మొత్తం చీకటి మయమై, సందిగ్ధంలో పడినప్పుడు.. ఆ చీకటిని చీల్చుకుంటూ వెలుగుగా అవతరించే ఒక దివ్య శక్తి చుట్టూ 'త్రికాల' కథ తిరుగుతుంది. మన సనాతన ధర్మంలోని కొన్ని ఆసక్తికరమైన నిజాల్లను, ఆధునిక థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో మిళితం చేసి దర్శకుడు మణి తెల్లగూటి ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. ఇటీవల కాలంలో భక్తి, మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటంతో 'త్రికాల' విజయంపై చిత్ర యూనిట్ ధీమాగా ఉంది. భారీ తారాగణం పవర్‌ఫుల్ పాత్రలు ఈ సినిమాలో శ్రద్ధాదాస్ మును పెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో, కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. 'మాస్టర్' ఫేమ్ మహేంద్రన్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఈ సినిమాకు ప్రత్యేక హైలైట్‌గా నిలవనున్నాయి. అలాగే పవర్‌ఫుల్ విలనిజంతో మెప్పించే నటుడు అజయ్, సీనియర్ నటి ఆమని కీలక పాత్రల్లో నటించారు. సాహితి అవంచ, ప్రభాకర్, అంబటి అర్జున్, రౌడీ రోహిణి తదితరులు తమ నటనతో సినిమాను మరింత రక్తికట్టించారు. దర్శకనిర్మాతల నమ్మకం ఈ సందర్భంగా దర్శకుడు మణి తెల్లగూటి మాటల్లాడుతూ... భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక రహస్యాలను థ్రిల్లింగ్ స్క్రీన్‌ప్లేతో ఆవిష్కరించాం. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, సాంగ్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రేక్షకులకు 'త్రికాల' సరికొత్త విజువల్ ఎక్స్‌పీరియన్స్‌ను, థియేటర్లలో సరికొత్త అనుభూతిని ఇస్తుందనే నమ్మకం మాకుంది"




అని తెలిపారు. నిర్మాతలు రాధిక--శ్రీనివాస్ మాట్లాడుతూ... సరికొత్త కాన్సెప్ట్, అద్భుతమైన మైథలాజికల్ టచ్‌తో రూపొందిన 'త్రికాల' అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సినిమా ఔట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. మా సినిమా నచ్చడంతో చాగంటి ప్రొడక్షన్ వారు వారు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు అని హర్షం వ్యక్తం చేశారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్', 'స్పిరిట్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సెన్సేషనల్ మ్యూజిక్ అందించిన హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చారు. ఆయన అందించిన పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. అలాగే షాజిత్ హుమాయున్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్తుందని చిత్రబృందం నమ్మకంగా ఉంది. 'త్రికాల' క్రేజ్ కేవలం సౌత్ ఇండియాకే పరిమితం కాలేదు. ఈ చిత్రానికి నార్త్ ఇండియాలో కూడా ఊహించని స్థాయిలో భారీ బిజినెస్ జరిగింది. హిందీ శాటిలైట్ హక్కులతో పాటు, డబ్బింగ్ రైట్స్ కూడా భారీ ఫ్యాన్సీ రేటుకు అమ్ముడుపోవడం విశేషం.

## 'ధురంధర్: ది రివెంజ్' నుంచి 'వారిజవాన్' ఫుల్ వీడియో సాంగ్ విడుదల!




బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'ధురందర్: ది రివెంజ్' థియేటర్‌లలో సూపర్ హిట్ అందుకున్న ఈ చిత్రం తాజాగా ఓటీటీలలో కూడా అదు గుపెట్టింది. అయితే ఈ సినిమా ఒకవైపు ఓటీటీలలో సెన్సేషన్ సృష్టిస్తుండగా, తాజాగా ఈ సినిమాలోని మోస్ట్ అవేటెడ్ సాంగ్ 'వారిజవాన్' 8ఖ ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రానికి శషాస్వత్ సచ్‌దేవ్ అదిరిపోయే సంగీతాన్ని అందించారు. పంజాబీ మరియు ఇంటెన్స్ ఎలక్ట్రానిక్ డాన్స్ మ్యూజిక్ ఫ్యూజన్‌తో కూడిన ఈ ఎనర్జిటిక్ ట్రాక్‌ను జ్యోతి నూరన్, రెబెల్ తమ పవర్‌ఫుల్ వాయిస్‌తో అద్భుతంగా ఆలపించారు. ఈ పాటకు జాస్మిన్ శాండ్లాస్, రెబెల్ క్యాచీ లిరిక్స్ అందించారు. తాజాగా విడుదలైన ఈ 8ఖ అల్ట్రా హెచ్‌డీ వీడియో సాంగ్‌లో రణవీర్ సింగ్ స్క్రీన్ ప్రెజెన్స్, అదిరిపోయే మాస్ వైబ్స్ మరియు ఎనర్జీ ప్రేక్షకులను, అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. జియో స్టూడియోస్ మరియు బి62 స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రంలో రణవీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్, సారా అర్జున్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ఐదుగురు పిల్లలను దత్తత తీసుకొని చదివిస్తానన్న మంచు మనోజ్



టాలీవుడ్ యాక్టర్లలో ఓ వైపు సినిమాలతో వినోదం అందిస్తూనే.. మరోవైపు సామాజిక సేవలో తనవంతు బాధ్యతగా ముందుండే వారిలో టాప్‌లో ఉంటాడు మంచు మనోజ్. ఈ టాలెంటెడ్ యాక్టర్ సామాజిక సేవలో భాగంగా సరికొత్త ముందడుగు వేసి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. మంచు మనోజ్, అతని సతీమణి భూమా మౌనిక రెడ్డి ఐక్య ధైర్య సేన సమితి పేరిట కొత్త ట్రస్ట్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో తొలి అడుగుగా ఐదుగురు పిల్లలను దత్తత తీసుకొని, వారిని చదివిస్తానని చెప్పాడు మంచు మనోజ్. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ.. ఎప్పటి నుంచో మేం సేవా కార్యక్రమాలంటే ముందుంటాం.. 10 మందికి ఎప్పుడు ఏ అవసరమున్నా ముందు టాం.. నేను కానీ నా సతీమణి మౌనిక కానీ మా చిన్నప్పటి నుంచి మా పెద్దల నుంచి 10 మంది కోసం నిలబడటం బలంగా నేర్చుకున్నం. ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలు చేశాం. కానీ అదంతా ఒక ఆర్గనైజేషన్ కింద ఒక ట్రస్ట్‌కింద ఫాం చేసి మా ఐడియాలజీ పది మందికి సేవ చేయాలని ముందుకొచ్చే వారికి ఒక మంచి ప్లాట్‌ఫాం కావాలని ఈ రోజు ఐక్య ధైర్య సేనే సమితి మొదలుపెట్టడం జరిగిందన్నాడు. ఇది మౌనికా ఐడియా. ఎప్పుడూ దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి యూనిటీగా ప్లాన్ చేద్దామని దీన్ని ముందుకు తీసుకొ స్తున్నాం. ఈ రోజు బ్లడ్ డొనేషన్, అలాగే మేం ఐదుగురు పిల్లలను దత్తత తీసుకొని వాళ్లను చదివిద్దాం అనుకు ంటున్నాం. అది ఇక్కడితో ఆగదు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ జిల్లాలో, ప్రతీ టౌన్, ఊరిలో, ఏరియాలో ఈ రోజు నుంచి మొదలు పెడుతున్నాం. మాకు జీవితంలో ఏదైనా గెలుపు ఉందంటే ఈ ఆర్గనైజేషన్, ఈ ట్రస్ట్ ఎన్నో లక్షలమందికి, కోట్ల మందికి ఉపయోగపడిన రోజు జీవితంలో మేంసక్సెస్ అయినట్టు.. అప్పటివరకు కాదన్నాడు మంచు మనోజ్.


## 'ధురంధర్'2 అరాచకం... విదేశాల్లో రికార్డు క్రేజ్, పాక్‌లో సర్వర్స్ కూడా క్రాష్ అయ్యాయా?

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, దర్శకుడు ఆదిత్య ధర్ కాంబినేషన్‌లో వచ్చిన ధురంధర్ సినిమా గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో భారీ చర్చ నడుస్తోంది. ఈ సినిమా విడుదలైన తర్వాత ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించిందనే ప్రచారంతో పాటు, ఓటీటీ విడుదల తర్వాత కూడా అంతర్జాతీయ స్థాయిలో భారీ ఆదరణ దక్కుతోందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ధురంధర్ 2: ది రివెంజ్ థియేటర్లలో విడుదలైన తర్వాత బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించిందనే ప్రచారం సినీ వర్గాల్లో వినిపిస్తోంది. కలెక్షన్ల పరంగా పలు రికార్డులను బద్దలు కొట్టిందని, అనేక ప్రాంతాల్లో మంచి విజయాన్ని అందుకుందని అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు.
ఇక ఇటీవల ఈ సినిమా ఓటీటీకలోకి అందుబాటులోకి వచ్చిన తర్వాత విదేశీ ప్రేక్షకుల నుంచి కూడా విశేష స్పందన వస్తోందని ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కొన్ని దేశాల్లో ఈ సినిమాపై భారీ ఆసక్తి కనిపించిందని, ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో వీక్షిస్తున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన చర్చల్లో మరో ఆసక్తికర అంశం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇటీవల ఈ చిత్రాన్ని ఓటీటీ వేదికపై ఇతర దేశాల్లో స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి తీసుకు రాగా, ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉండటంతో అక్కడి ప్రేక్షకుల స్పందనపై ప్రత్యేక చర్చ మొదలైంది.
సాధారణంగా దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కే చిత్రాల్లో భారత్-పాకిస్థాన్ అంశాలు ప్రధానంగా కనిపిస్తుంటాయి. ఈ సినిమా సిరీస్‌లో కూడా అలాంటి అంశాలు ఉన్నప్పటికీ, పాకిస్థాన్ ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి.
అంతేకాకుండా, సినిమా చూడటానికి ఒకేసారి పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు ఆసక్తి చూపడంతో భారీ ట్రాఫిక్ నమోదైందని, దీనివల్ల కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తాయనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఈ అంశాలపై



సంబంధిత ఓటీటీ సంస్థ నుంచి ఎలాంటి అధికారిక ధృవీకరణ వెలువడలేదు. మరోవైపు, స్థానిక చిత్రాలతో పోల్చినా ఈ సినిమాపై ప్రేక్షకుల ఆసక్తి ఎక్కువగా కనిపిస్తోందని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. సరిహద్దులు వేరైన, మంచి కంటెంట్‌కు ప్రేక్షకుల ఆదరణ ఎక్కడైనా ఒకేలా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ అంశం సినీ అభిమానుల్లో ఆసక్తికర చర్చగా మారింది. సినిమా కంటెంట్, యాక్షన్ సన్నివేశాలు, నటీనటుల ప్రదర్శనపై ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్నారని సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి.

## 'పెద్ది' ట్రైలర్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం.. స్పెషల్ అప్‌డేట్ ఇచ్చిన రామ్ చరణ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్దిపై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చి బాబు సన తెరకెక్కిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామా చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని సృష్టించింది. విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు సినిమాపై భారీ హైప్ తీసుకొచ్చాయి. ఇప్పుడు అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న అంశం పెద్ది ట్రైలర్. ఈ ట్రైలర్ విడుదల కోసం సినీ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న సమయంలో చిత్రబృందం మరో భారీ అప్డేట్ ఇచ్చింది. ఇప్పటికే ముంబైలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు ప్రకటించిన మేకర్స్, తాజాగా ఈ ఈవెంట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ స్వయంగా ఓ ప్రత్యేక గ్లింప్స్ ద్వారా అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపారు. "ఇప్పటివరకు మీరు పాటలు, గ్లింప్స్ చూశారు.. ఇక ఇప్పుడు అసలు బ్లాస్ట్ చూడబోతున్నారు" అంటూ అభిమానుల్లో ఆసక్తిని పెంచేలా రామ్ చరణ్ సందేశం ఇచ్చారు. ఈ మాటలతో సోషల్ మీడియాలో పెద్ది ట్రైలర్‌పై చర్చలు మరింత పెరిగి పోయాయి. ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్ వేదికగా ఈ గ్రాండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. మధ్యాహ్నం 3 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో అభిమానులు, సినీ ప్రముఖులు పాల్గొనే అవకాశమున్న ఈ ఈవెంట్‌పై ఇప్పుడు ప్రత్యేక ఆసక్తి నెలకొంది.
స్పోర్ట్స్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రామ్ చరణ్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో గ్రామీణ నేపథ్యంలో కనిపించిన చరణ్ లుక్ అభిమానులను ఆకట్టుకుంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ విజేత సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన అందించిన పాటలకు ఇప్పటికే మంచి స్పందన లభించింది. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా సినిమాకు ప్రత్యేక బలంగా నిలుస్తుందని చిత్రబృందం భావిస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్ విడుదలతో సినిమా కనిపిస్తోంది.

## సీఎం విజయ్ నిర్ణయంపై నటుడు విశాల్ అసంతృప్తి.. ఆ మూడు డిమాండ్లు నెరవేర్చాలంటూ విజ్ఞప్తి!

తమిళనాడు నూతన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తన కేబినెట్ మంత్రులకు శాఖలను కేటాయించడాన్ని స్వాగతిస్తూనే, సినిమా టోగ్రఫీ శాఖ కేటాయింపుపై ప్రముఖ నటుడు, నిర్మాత విశాల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. చలనచిత్ర సాంకేతికత మరియు సినిమా టోగ్రాఫ్ చట్టం మంత్రిగా రాజ్‌మోహన్‌ను నియమించడం పట్ల ఆయన కొంత అసంతృప్తిని వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా చిత్ర పరిశ్రమలో క్షేత్రస్థాయి నుంచి ఉంటూ, పరిశ్రమ కష్టసుఖాలు తెలిసిన సీఎం విజయ్ కాకుండా... సినిమా రంగంపై కనీస అవగాహన మరియు అనుభవం లేని వ్యక్తికి ఈ శాఖను కేటాయించడం పట్ల విశాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో ఉన్న చిత్ర పరిశ్రమ, ముఖ్యంగా నిర్మాతలు తమ సమస్యలను మరియు సంస్కరణలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయంలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇది ఎవరినీ తక్కువ చేసి మాట్లాడటం కాదని, కేవలం పరిశ్రమ బాగు



కోసమే తన అభిప్రాయాన్ని పంచుకుంటున్నానని స్పష్టం చేశారు. గత 9 ఏళ్లుగా పరిష్కారం కాని పలు కీలక డిమాండ్లను సీఎం విజయ్ దృష్టికి తీసుకెళ్తూ విశాల్ మూడు ముఖ్యమైన విజ్ఞప్తులు పంచుకున్నాడు. 1. ప్రభుత్వ టికెటింగ్ విండోను తీసుకురావాలి ప్రస్తుతం ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్ కోసం ప్రేక్షకులు అదనంగా రూ. 30 వరకు చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వం తరపునే ఒక అధికారిక టికెటింగ్ పోర్టల్‌ను ప్రవేశపెడితే, అది ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చిపెట్టడమే కాకుండా, సామాన్య ప్రేక్షకులకు కూడా భారీ ఉపశమనం కలిగిస్తుందని విశాల్ కోరారు. 2. లోకల్ బాడీ టాక్స్ (స్థానిక సంస్థల పన్ను) రద్దు చేయాలిదేశవ్యాప్తంగా "ఒకే దేశం, ఒకే పన్ను" విధానం అమలులో ఉన్నప్పటికీ, మన రాష్ట్రంలో మాత్రం సినిమా టికెట్లపై అదనంగా లోకల్ బాడీ టాక్స్ విధిస్తున్నారని విశాల్ గుర్తుచేశారు. దేశంలో రెండు రకాల పన్నులు వసూలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని, ఈ పన్నును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 3. చిన్న సినిమాలకు సబ్సిడీని పెంచాలిప్రస్తుతం చిన్న సినిమాలకు ఇస్తున్న సబ్సిడీ మొత్తం చాలా తక్కువగా ఉందని, దానిని మరింత పెంచి, ప్రతి ఏటా చిన్న చిత్రాల నిర్మాణానికి ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తులను గత 9 ఏళ్లుగా ప్రతినిధుల ద్వారా పంపుతూనే ఉన్నాం. సినిమా రంగం నుంచి వచ్చిన మన ముఖ్యమంత్రి విజయ్ మాత్రమే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి, చిత్ర పరిశ్రమకు ఒక కొత్త ఆశాకిరణంలా నిలవగలరని ఆశిస్తున్నాను.

## వెంకటేశ్ త్రివిక్రమ్ సినిమాలో స్పెషల్ సర్‌ప్రైజ్ .. పాత హిట్ పాటకు రీమిక్స్ ప్లాన్!

టాలీవుడ్‌లో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్లలో హీరో వెంకటేష్- దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ కూడా ఒకటి. ఈ ఇద్దరి కలయికలో తెరకెక్కుతున్న తాజా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ కథా నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో వినోదంతో పాటు భావోద్వేగాలు, యాక్షన్ అంశాలు కూడా ప్రధాన ఆకర్షణగా ఉండనున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో ప్రేక్షకులకు ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇవ్వడానికి చిత్రబృందం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వెంకటేశ్ గతంలో నటించిన ఓ హిట్ సినిమాలోని పాపులర్ పాటను కొత్తగా రీమిక్స్ చేసి ఈ సినిమాలో ఉపయోగించే ఆలోచనలో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఏ పాటను ఎంపిక చేశారన్న విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. సాధారణంగా త్రివిక్రమ్ తన సినిమాల్లో సంగీతం, సంభాషణలు, వినోదం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ముఖ్యంగా పాత




క్లాసిక్ అంశాలను కొత్త తరానికి తగ్గట్టుగా అందించడంలో ఆయనకు ప్రత్యేక శైలి ఉంది. దీంతో వెంకటేశ్ పాత సినిమా పాటను కొత్తగా ఎలా చూపిస్తారనే ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. ఇక ఈ సినిమా కేవలం కుటుంబ కథతో మాత్రమే కాకుండా పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రంగా రూపొందనున్నట్లు తెలుస్తోంది. యాక్షన్ సన్నివేశాలతో పాటు ప్రేక్షకులను నవ్వించే కామెడీ ట్రాక్ కూడా కీలకంగా ఉండబోతున్నట్లు సమాచారం.

## 'ది రాజా సాబ్' వ్యాఖ్యలపై దుమారం.. ప్రభాస్ అభిమానులకు క్షమాపణ చెప్పిన సప్తగిరి

టాలీవుడ్‌లో సెలబ్రిటీల వ్యాఖ్యలు కొన్నిసార్లు అనుకోని వివాదాలకు దారితీస్తుంటాయి. తాజాగా ప్రముఖ హాస్యనటుడు సప్తగిరి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడుమారుతి తెరకెక్కిస్తున్న ది రాజా సాబ్ సినిమాను ఉద్దేశించి మాట్లాడిన వ్యాఖ్యలు అభిమానుల్లో చర్చలకు కారణమయ్యాయి. తన తాజా చిత్రం పురుష ప్రమోషన్లలో భాగంగా ఇటీవల మీడియాతో మాట్లాడిన సప్తగిరి, ఈ మధ్యకాలంలో తాను చేసిన కొన్ని చిన్న బడ్జెట్ చిత్రాల గురించి ప్రస్తావించారు. ఆ సందర్భంలో కొన్ని సినిమాల పేర్లు చెబుతూ మాట్లాడిన ఆయన, పొరపాటున ది రాజా సాబ్ పేరును కూడా అదే జాబితాలో ప్రస్తావించాడు. ఆ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభాస్ అభిమానులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రాన్ని చిన్న సినిమాగా ఎలా పేర్కొంటారని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనలు వచ్చాయి .వివాదం




మరింత పెద్దది కావడంతో దర్శకుడు మారుతి స్వయంగా రంగంలోకి దిగినట్లు సమాచారం. ఆయన సప్తగిరితో మాట్లాడి విషయం తీవ్రతను వివరించినట్లు తెలుస్తోంది. అనంతరం తన వ్యాఖ్యలపై స్పందించిన సప్తగిరి, అది పూర్తిగా అనుకోకుండా జరిగిన పొరపాటు మాత్రమేనని స్పష్టం చేశారు. తాజా ఇంటర్వ్యూలో సాబ్ పేరు వచ్చేసింది.